Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కడప KADAPA | సంపుటి : 03 | సంచిక : 08 | గురువారం | అక్టోబర్ 1, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No : 08 | Thursday | 1 OCTOBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అభివృద్ధికి అడ్డు పడటమే
# గొడ్డలి పార్టీ పని



- పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ది
- ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- రూ.28,112 కోట్ల విలువైన 707ఎకరాల భూములకు హక్కులు
- విమెన్ వర్క్ ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ
- కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే
- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు వేసిన ప్రతీ ఓటుకూ న్యాయం చేస్తూ ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూములకు హక్కులు కల్పిస్తూ పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తో కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు.



2 - మిగతా 2లో..



## వైయస్ జగన్‌ను కలిసిన
# లంకపల్లి రైతులు

**600 ఎకరాల లంక భూముల వ్యవహారంపై ఫిర్యాదు**

- తమకు న్యాయం జరిగేలా అండగా నిలవాలని విజ్ఞప్తి
- అవసరమైన న్యాయ సహాయం పార్టీ నుంచి అందిస్తామని వైయస్ జగన్ భరోసా

**ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు కలిశారు.తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. 1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు తమ ఆవేదన చెప్పారు.ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు

- మిగతా 2లో..



## కూలిన అణ్వాయుధ సామర్థ్యం గల బాంబర్

**ఆరుగురు మృతి**

మాస్కో: తూర్పు రష్యాలో శిక్షణా విమానయానం సందర్భంగా అణ్వాయుధ సామర్థ్యం గల టుపోలెవ్ టియు-95 బాంబర్ విమానం కూలిపోయింది.

2 లో



## వైయస్ జగన్‌ను కలిసిన కర్నూలు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు

- రాయలసీమ, న్యాయవాదుల ప్రయోజనాల కోసం గత ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించిన న్యాయవాదులు

2 లో

'సర్'పై వివాదం వేళ.. 'ఇండియా' కూటమి
## 6 కీలక డిమాండ్లు

- పాత ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్
- ఓటర్ల జాబితా మార్పుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని సూచన
- ఓటరు తొలగింపుపై కారణాలు, అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్
- ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలన్న 'ఇండియా' కూటమి
- ఈసీపై అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలగాలని వ్యాఖ్య




న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహరిస్తున్న తీరుపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరు ప్రధాన డిమాండ్లను

2 లో

తాగునీటి సమస్య పరిష్కారంలో
## నిర్లక్ష్యంగా ఉండొద్దు

**ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయం లో బుధవారం వివిధ శాఖలు అందించే సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ, అన్నక్యాంటీన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, సంక్షేమ హాస్టళ్లల్లో వసతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

2 - మిగతా 2లో..

## బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం..



### జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

- వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు
- కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు
- రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి
- ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల
- అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్

- మిగతా 2లో..

## పసిడి ప్రియులకు ఊరట..



- కొనసాగుతున్న ధరల క్షీణత
- రెండో రోజూ కొనసాగిన బంగారం ధరల పతనం
- రెండు రోజుల్లో సుమారు రూ.3,880 మేర తగ్గిన పసిడి
- అంతర్జాతీయంగా డాలర్ బలపడటమే ధరల తగ్గుదలకు కారణం
- తెలుగు రాష్ట్రాల్లో రూ.1,48,790 మార్కు వద్ద 24 క్యారెట్ల ధర
- భారీగా దిగొచ్చిన వెండి ధర

- మిగతా 2లో..

న్యూఢిల్లీ : భారత మార్కెట్‌లో పసిడి ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. గత రెండు రోజుల్లోనే స్వచ్ఛమైన బంగారం ధర సుమారు రూ. 3,880 మేర క్షీణించడం గమనార్హం. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయంగా డిమాండ్ మందగించడం వంటి కారణాలతో పసిడి ధరలపై ఒత్తిడి కొనసాగుతోంది. బుధవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,48,790 వద్ద కొనసాగుతోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,36,390గా ఉండగా, 18 క్యారెట్ల పసిడి ధర రూ. 1,11,590 వద్ద ట్రేడ్ అవుతోంది.

## నన్ను దుర్మార్గుడిగా చిత్రీకరించింది సజ్జల రామకృష్ణా రెడ్డి

- విజయసాయి రెడ్డి

2లో..

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : జగన్ వద్ద తనను దుర్మార్గుడిగా చిత్రీకరించింది సజ్జల రామకృష్ణారెడ్డి అని మాజీ ఎంపి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. ప్రజలపై వైఎస్ఆర్‌సిపి నేతలది బూటకపు ప్రేమ అని అన్నారు. మద్యం కుంభకోణంలో తన పాత్ర లేదని.. దీనికి కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డేనని చెప్పారు. మద్యం కుంభకోణం కేసులో తనకు తెలిసిందంతా అధికారులకు చెప్పానని అన్నారు.



ఇసి తీరును నిరసిస్తూ అక్టోబర్ 2న
## 'జైల్‌భరో ఆందోళన' : సిజెపి

న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం (ఇసి) తీరును నిరసిస్తూ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 'జైల్ భరో ఆందోళన'ను చేపట్టనున్నట్లు 'కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి)' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. బుధవారం ముంబయి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఇసి పనితీరు దేశ ప్రయోజనాలకు అనుగుణంగా లేదని మండిపడ్డారు.

2 లో..



## సంపాదకీయం

# పంటలపై ఎల్ నినో ప్రభావం!

ఎల్ నినో అంటే ఏమిటో అనుకున్నారు ఈ పేరు వినగానే ప్రజలు. కాని దాని ప్రభావం యావత్ ప్రపంచంపై కనిపిస్తుండడంతో ఎల్ నినో అంటే ఏంటో అర్థం అవుతుంది. నేడు ప్రపంచ వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పులకు కారణమయ్యే ఎల్ నినో ప్రభావం మరింత బలపడుతున్నట్లు తాజా అంచనాలు సూచిస్తున్నాయి. కొలంబియా యూనివర్సిటీకి చెందిన ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ అండ్ సొసైటీ ఈ మధ్య విడుదల చేసిన అంచనా ప్రకారం.. 2026 చివరి నాటికి, 2027 ప్రారంభంలో ఎల్ నినో పరిస్థితులు "చాలా బలమైన" స్థాయిలో కొనసాగవచ్చు. ఈ పరిణామం ఆసియా దేశాలతో పాటు భారత్‌లోనూ వాతావరణ సంబంధిత ప్రమాదాలను పెంచే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఎల్ నినో బలాన్ని అంచనా వేయడానికి ఉపయోగించే ముఖ్యమైన సూచికల్లో నినో 3.4 ఇండెక్స్ ఒకటి. మధ్య, తూర్పు భూమధ్యరేఖ పసిఫిక్ మహాసముద్రంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను ఇది సూచిస్తుంది. ఐఆర్ఐ ప్రకారం 2026 సెప్టెంబర్ మధ్య నాటికి నినో 3.4 సూచిక ం3.0 డిగ్రీల సెల్సియస్కు చేరింది. ఆగస్టు నెలలో ఇది ం2.52 డిగ్రీలుగా ఉండగా, సెప్టెంబర్ మధ్య నాటికి మరింత పెరగడం ఎల్ నినో తీవ్రత వేగంగా పెరుగుతున్న సంకేతంగా కనిపిస్తోంది. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. ఐఆర్ఐ పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో మరింత బలపడే అవకాశాన్ని సూచించాయి. ఇందులో 13 డైనమిక్ మోడళ్లు, 9 స్టాటిస్టికల్ మోడళ్లు ఉన్నాయి. ఈ మోడళ్లన్నీ 2026-27 శీతాకాలంలో ఎల్ నినో "వెరీ స్ట్రాంగ్" స్థాయిలో ఉండొచ్చని అంచనా వేశాయి. కొన్ని మోడళ్లు నినో 3.4 ఉష్ణోగ్రత అసాధారణత ం3.0 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశాన్ని కూడా సూచిస్తున్నాయి.ఎల్ నినో పరిస్థితులు 2027లోనూ కొనసాగే అవకాశాలు ఉన్నాయని పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో అంచనా వేస్తోంది. 2026 సెప్టెంబర్ నుంచి 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ఉండే అవకాశం 100 శాతంగా ఉందని మోడల్ ఆధారిత అంచనా చెబుతోంది. 2027 మార్చి--మే కాలానికి ఈ అవకాశం 99 శాతంగా, ఏప్రిల్--జూన్ నాటికి 90 శాతంగా ఉండగా, మే--జూలై 2027లో 61 శాతానికి తగ్గుతుంది. అంటే 2027 మధ్య నాటికి ఎల్ నినో బలహీనపడే అవకాశం ఉన్నప్పటికీ, దాని ప్రభావం కొంతకాలం కొనసాగవచ్చని అర్థం. ఇదే సమయంలో ఇండియన్ ఓషన్ డైపోల్ ( పరిస్థితి కూడా భారత వాతావరణానికి కీలకంగా మార నుంది. పరిశీలించిన మొత్తం 22 వాతా వరణ నమూనాలు ఎల్ నినో అంచనా ప్రకారం 2026 సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు పాజిటివ్ పరిస్థితులు బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత 2027 జనవరి నుంచి మార్చి మధ్య తిరిగి తటస్థ పరిస్థితుల వైపు వెళ్లవచ్చని అంచనా. ఎల్ నినో, పాజిటివ్ ఒకేసారి కనిపించడం సాధారణమే అయినప్పటికీ.. ఈ రెండు వాతావరణ వ్యవస్థలు స్వతంతంగా కూడా అభివృద్ధి చెందవచ్చని పరిశీలించిన మొత్తం 22 వాతావరణ నమూనాలు ఎల్ నినో స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఏడాది నెలకొన్న 'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రబీ (శీతాకాల) సీజన్‌లో వర్షాధార ప్రాంతాల్లో సాగు సవాలుగా మారే అవకాశముందని, దీనివల్ల దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడొచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన రబీ సీజన్ సన్నద్ధత జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఇప్పటికే ముగిసిన ఖరీఫ్ సీజన్ కూడా వర్షాధార ప్రాంతాల్లో తీవ్ర సవాళ్లతో కూడుకుని సాగిందని, అనేక రాష్ట్రాలు విత్తనాలు నాటడం నుంచి పంటను కాపాడుకునే వరకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయని గుర్తుచేశారు. అక్టోబర్ నెల నుంచి గోధుమ, ఆవాలు వంటి ప్రధాన రబీ పంటల విత్తే ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో నేలలో అధిక తేమ, మరికొన్ని వర్షాభావ ప్రాంతాల్లో సుదీర్ఘ పొడి వాతావరణం పంటలపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంది. అందువల్ల ఆయా ప్రాంతాలకు తగినట్లుగా వ్యవసాయ వ్యూహాలను మార్చుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. దేశంలో సాధారణంగా 638 లక్షల హెక్టార్లలో రబీ సాగు జరుగుతుంది. ఇందులో సుమారు 300 లక్షల హెక్టార్లలో గోధుమలు, 140 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాలు, 87 లక్షల హెక్టార్లలో నూనెగింజలు మరియు 55 లక్షల హెక్టార్లలో ముతక ధాన్యాలు పండిస్తారు. ధాన్యాల ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్ల దిగుమతులపై ఇంకా ఆధారపడుతోందని, దీనిని అధిగమించేందుకు 'పంటల వైవిధ్యీకరణ' అనివార్యమని ఆయన అన్నారు. 'ప్రతి చుక్కకూ అధిక పంట' మరియు నేల ఆరోగ్య కార్డుల వంటి సంక్షేమ పథకాలను కేవలం రాయితీల పంపిణీకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. మౌలిక సదుపాయాలలో ఉన్న లోపాలను సరిచేసి రైతుల ఆదాయాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ధాన్యాల ఉత్పత్తిలో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ పప్పుధాన్యాలు, నూనెగింజలు, పండ్ల దిగుమతులపై ఇంకా ఆధారపడుతోందని, దీనిని అధిగమించేందుకు 'పంటల వైవిధ్యీకరణ' అనివార్యమని ఆయన అన్నారు. 'ప్రతి చుక్కకూ అధిక పంట' మరియు నేల ఆరోగ్య కార్డుల వంటి సంక్షేమ పథకాలను కేవలం రాయితీల పంపిణీకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. మౌలిక సదుపాయాలలో ఉన్న లోపాలను సరిచేసి రైతుల ఆదాయాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఏది ఏమైనా ప్రభావం తగ్గి సమృద్ధిగా వర్షాలు పడాలని అందరూ కోరుకుంటున్నారు. 22ఏ పేరుతోనే పెద్ద మోసం ,మూసి పేరుతో మోసం,హైడ్రా పెరుటతో మోసం.. ఈ ప్రభుత్వమే మోసాలతో కోరుకున్న ప్రభుత్వం. రైస్ మిల్లరులపై ఇష్టానుసారంగా దాడులు. హైదరాబాదు నుండి సూర్యాపేట మీదుగా బులెట్ ట్రైన్ ను కమిషన్ల పైసలకోసం రూటు మార్చారు. స్కిల్ దేవోలేప్మెంట్ యూనివర్సిటీకి వైస్ చౌ న్సిలర్ ఉండి దండగ. రైతుబంధు, రైతు భీమలేవు సంక్షేమ కార్యక్రమాలు లేవు,అభివృద్ధిలేవు. కేసీఆర్ ఉంటే నే మా బతుకులు బాగుపడుతావాని మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుం టున్నారు. ప్రభుత్వం ఎలా నడపాలో అవగాహన లేకపోతే తెలుసుకొని ప్రజల అవసరాలు తీర్చు. 97జీవో, 22ఏ బంద్ చేసి తెలంగాణ ప్రజల అవసరాలు తీర్చాలని కోరారు.

# అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని

అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు విజయవాడలో 26,401 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇస్తున్నాం. మొత్తం కలిపి ఇప్పటి వరకూ 60 వేల మంది పేదలకు పట్టాలు ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది. విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. దశాబ్దాలుగా పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి మీ స్థలాలకు హక్కుల కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పేదలకు పట్టాలు వచ్చేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నా. గత పాలనలో ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భవిష్యత్తు కోసం జాగ్రత్తగా కాపాడుకోవాలని అందరికీ సూచిస్తున్నాను. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. విశాఖ, వట్టిచెరుకూరు, కంగుమంది, కైకలూరు, అమలాపురం లాంటి చోట్ల ఉన్న ఈ తరహా సమస్యల్ని పరిష్కరించి పట్టాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డంకులు :** "2019-24లో గత పాలకులు ప్రతి ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ఇబ్బందులు సృష్టించారు. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూములన్నిటిని రీసర్వే చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఎలాంటి వివాదాలు లేని కొత్త వ్యవస్థను తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సంక్షేమం- అభివృద్ధి- సంపద సృష్టి అనేది నిరంతరం జరిగేలా వివిధ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. వైసీపీ రాక్షసులు పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డంపడ్డారు. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం. ఎల్ నినో కారణంగా కృష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. గోదావరి నదిలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 1400 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయి. రోజుకు 75 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. అందులో ఓ 100 టీఎంసీలు తెచ్చుకుంటే అంతా సస్యశ్యామలం అవుతుంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీపై తీసుకువస్తాం. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇస్తాం. అన్ని ప్రాంతాలకూ తాగు, సాగునీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం. మనతో పాటు మన పొరుగు రాష్ట్రాల వారు కూడా బాగుండాలన్నదే మా సిద్దాంతం. గోదావరి - కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీటి కొరతే రాదు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేలకోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. 2028 కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా-గోదావరి నీళ్లు పుష్కలంగా మనకు వస్తాయి" అని సీఎం వ్యాఖ్యానించారు.

**మహిళా వర్క్ ఫోర్సులో ఏపీ కీలకం :** "అభివృద్ధి భవిష్యత్తులో సంపద సృష్టికి అవసరం. అభివృద్ధి- సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు. ప్రజల ఆదాయాన్ని పెంచేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమం మా మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఠంచనుగా మొదటి తేదీనే వారికి పెన్షన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆడబిడ్డలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. గత పాలకులు రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం వేశారు. మేం ట్రూ డౌన్ చేసి విద్యుత్ భారం తగ్గించాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాలకు చేయూత అందుతోంది. వడ్డెర్లు, గీత కార్మికులకు కూడా సహకారం అందిస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీ4 కార్యక్రమం తీసుకువచ్చాం. కుప్పంలో ఓ సాధారణ మహిళను టీవీఎస్ కంపెనీ దత్తత తీసుకుంది. నిన్నటి వరకూ కూలీగా ఉన్న ఆ మహిళ ఇటుకల బట్టీ యూనిట్ ను ఏర్పాటు చేసుకుని 20 మందికి ఉపాధి అందిస్తోంది. కేంద్ర గణాంకశాఖ విమెన్ వర్క్ ఫోర్సుపై ఓ నివేదిక విడుదల చేసింది. విశాఖ మొదటి స్థానంలో ఉంది. ప్రతీ వంద మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. విజయవాడలో ప్రతీ వంద మందిలో 37 మంది పనిచేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామిక వేత్తలుగా ప్రతీ వంద మందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ కింద మార్కెటింగ్ చేయిస్తున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందించే వచ్చే ఏడాదిలోగా మరో 5.5 లక్షల ఇళ్లు ఇస్తాం. పేదలందరికీ ఇంటిజాగా, ఇల్లు, తాగునీటికి కుళాయి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని" సీఎం వ్యాఖ్యానించారు.

**గ్లోబల్ సిటీస్ ఇండెక్స్‌లో ఏపీ నగరాలు :** పురాణ కాలంలో రాజులు యజ్ఞాలు చేస్తే రాక్షసులు అడ్డుపడే వారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ అదే పనిచేస్తోంది. పేదలకు పట్టాలు ఇస్తుంటే ఎలా ఇస్తారంటూ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోంది. ఇలా ఏ పనిచేసినా ఆ పార్టీ నేతలు అడ్డుపడుతున్నారు. అమరావతి ప్రజా రాజధాని నిర్మాణాల్ని కూడా ఆ పార్టీ అడ్డుకుంటోంది. ప్రపంచ బ్యాంకులు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగులబెట్టారు. ఇలా నానా విన్యాసాలు చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్దత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. మావిగన్ అంటే విజయవాడలో ఉన్నవారికైనా అర్థం అయ్యిందా అని ప్రశ్నిస్తున్నా. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం. విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మచిలీపట్నంలో గోవాషిప్ యార్డు షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజి ఎగువన దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్ తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం. రూ.50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్, రైల్ నెట్వర్క్‌లు పూర్తై అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి :** "2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం. ప్రతీ అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్ట పోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా బలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా .ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటీఎం బ్యాచ్‌ల రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్దిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈఓ సీఎం అని పిలిచినా కలగని ఆనందం వాటర్ మాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది. పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగు నీరందిస్తున్నందుకు వాటర్ మాన్ అంటూ పత్రికలు రాశాయని" సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ సహా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## కూలిన అణ్వాయుధ సామర్థ్యం గల బాంబర్

ఈ ప్రమాదంలో ఆరుగురు సైనికులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.
అమూర్ ప్రాంతంలో విమానం కూలిన సమయంలో, దాన్ని నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న అటవీ ప్రాంతం వైపు మళ్లించినట్లు వెల్లడించారు. దీంతో జనావాసాల్లో భారీ ప్రమాదం తప్పినట్లు పేర్కొన్నారు. విమానంలో ఉన్న పైలట్ ప్రాణాలతో బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఎలాంటి ఆయుధాలు లేవని స్పష్టం చేశారు. టియు-95ను రష్యా ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి వినియోగిస్తోంది. నాలుగు ఇంజిన్లతో కూడిన ఈ వ్యూహాత్మక టర్బోప్రాప్ బాంబర్ సుదూర ప్రయాణ క్రూయిజ్ క్షిపణులను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## పసిడి ప్రియులకు ఊరట..



బంగారం బాటలోనే వెండి ధరలు కూడా పయనిస్తున్నాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2,39,990కి చేరింది.అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ బలపడటం, యూఎస్ ట్రెజరీ బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, డిమాండ్ తగ్గడం వంటి పరిణామాలు కూడా ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలోని వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లోనూ ఇంచుమించు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ వంటి నగరాల్లో ధరలు స్వల్పంగా ఎక్కువగా నమోదయ్యాయి. బంగారం, వెండి ధరలు రోజులో పలుమార్లు హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి కాబట్టి, వినియోగదారులు కొనుగోలుకు ముందు తాజా ధరలను మరోసారి నిర్ధారించుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

### నన్ను దుర్మార్గుడిగా చిత్రీకరించింది

## సజ్జల రామకృష్ణా రెడ్డి

సజ్జల రామకృష్ణారెడ్డి వల్లే వైఎస్ఆర్‌సిపికి నష్టం జరుగుతోందన్నారు. రాజధాని అమరావతికి తాను వ్యతిరేకం కాదన్నారు. ఆ పార్టీ హయాంలో తాను కీలకపాత్ర పోషించాననే వార్తలు అవాస్తవమని అన్నారు.అధికారంలోకి వచ్చేంతవరకు పార్టీ తనను వాడుకుందని, అనంతరం తనపై కుట్రలు, దుష్ప్రచారం చేసిందని అన్నారు. మూడు నెలల్లో తనను పక్కనపెట్టారని అన్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని చెప్పి వైఎస్ఆర్‌సిపి మాటమార్చిందని, ఇప్పుడు మావిగన్ అంటోందని అన్నారు. ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామని మాట తప్పిన వైఎస్ఆర్‌సిపి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని ప్రస్తుత ఇన్‌ఛార్జ్ గెలిపించగలరా అని ప్రశ్నించారు. త్వరలో పార్టీ పేరును ప్రకటిస్తానని.. ఆ తర్వాత పాదయాత్ర చేస్తానని విజయ్‌సాయిరెడ్డి అన్నారు.

## ఇసి తీరును నిరసిస్తూ అక్టోబర్ 2న 'జైల్‌భరో ఆందోళన' : సిజెపి

ఇసి తీరుకు విమర్శిస్తూ గాంధీ జయంతి రోజున ముంబయిలోని శివాజీ పార్క్ నుండి "జైల్ భరో ఆందోళన"ను చేపట్టనున్నామని, అక్టోబర్ 2న శివాజీ పార్క్ నుండి ఈ నిరసన ప్రారంభమవుతుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు ఈ ఆందోళనలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఇసి "నిరంకుశ ధోరణి" ఆందోళనకరమైన అంశమని, దేశంలో మార్పు తీసుకురావడానికి సమిష్టి కృషి అవసరమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎఐ దుర్వినియోగంపై ఎన్‌సిపి(ఎస్‌పి) అధ్యక్ష్షుడు శరద్‌పవార్ చేసిన వ్యాఖ్యలకు దీప్కే మద్దతు ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని పునరుద్ఘాటించారు. ఎస్ఐఆర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షలు డిమాండ్ల నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.



## వైయస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు

మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని, ఈ తతంగం అంతా పమిడిముక్కల తహశీల్దార్ కె.నవీన్ కుమార్ నడిపించారన్న రైతులులంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని రైతులు వైయస్ జగన్‌ను కోరారు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను సావధానంగా విన్న వైయస్ జగన్, ఈ వ్యవహారంలో వారికి అవసరమైన న్యాయ సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు. పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆధ్వర్యంలో వైయస్ జగన్‌ను కలిసిన వారిలో రైతులు యలమంచిలి గణేష్, ముళ్ళపూడి సోమయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, చొప్పరపు నాగేశ్వరరావు, కొడాలి రాంబాబు తదితరులు ఉన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన కర్నూలు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు

**ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ను కర్నూలు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు కలిశారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాయలసీమ ప్రాంతం, న్యాయవాదుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక కార్యక్రమాలు చేపట్టారని వారు వివరించారు. కర్నూలును జ్యుడిషియల్ క్యాపిటల్‌గా ప్రకటించడం, హ్యూమన్ రైట్స్ కమిషన్, లోకాయుక్తలను కర్నూలుకు తరలించడం, APERజను కర్నూలుకు మార్చడం, కర్నూలులో నేషనల్ లా యూనివర్సిటీకి శంకుస్థాపన చేయడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు.
అలాగే ఏపీ స్టేట్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు రూ.100 కోట్లు కేటాయించడం, 'లా నేస్తం' ద్వారా జూనియర్ న్యాయవాదులకు రూ.49.51 కోట్లు చెల్లించడం, కర్నూలులో వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు న్యాయవాదుల సంక్షేమం కోసం చేపట్టినవని వారు వైయస్ జగన్‌కు వివరించారు. ప్రస్తుతం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని న్యాయవాదులు తమ అభిప్రాయాన్ని వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. రాయలసీమ ప్రజలు, న్యాయవాదుల ఆకాంక్షలను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం విస్మరిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు జి. స్వాములు, న్యాయవాదులు పి. సువర్ణరెడ్డి, ఎస్. హనుమంతరెడ్డి, ఎం. ప్రభాకర్, వై. ప్రకాష్‌రెడ్డి, ఎన్. శివనిఖిలేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 'సర్'పై వివాదం వేళ.. 'ఇండియా' కూటమి 6 కీలక డిమాండ్లు

మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. భవిష్యత్ ఎన్నికల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకోవాలని ఇండియా కూటమి కోరింది. ఓటర్ల జాబితాలో జరిగే ప్రతి మార్పుపై పూర్తి పారదర్శకత ఉండాలని చెప్పింది. నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా చేర్పులు, తొలగింపులు, సవరణల వివరాలను బహిరంగంగా ఉంచాలని డిమాండ్ చేసింది.ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు కారణాలను తెలియజేయాలని కూటమి కోరింది. అలాంటి నిర్ణయంపై అప్పీల్ చేసుకునేందుకు సమర్థమైన విధానం ఉండాలని పేర్కొంది. పరిపాలనా లోపాలు, తగిన పత్రాలు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటి కారణాలతో అర్హులైన ఓటర్లు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరింది.ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. యువత, తొలిసారి ఓటు వేయబోయే వారికి సులభంగా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరింది. ఎన్నికల వ్యవస్థలో సంస్థాగత జవాబుదారీతనం పెరగాలని ఖర్గే అన్నారు. అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం పనిచేయాలని డిమాండ్ చేశారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించారని ఖర్గే ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ స్పందించలేదని అన్నారు. పారదర్శకత స్థానంలో రహస్య విధానం రాకూడదని, ఒక్క వ్యక్తికి ఒక ఓటు, ఓటుకు సమాన విలువ అనే సూత్రం బలహీనపడకూడదని ఇండియా కూటమి పేర్కొంది.

## తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉందని సీఎం చెప్పారు. ఐగాట్ కర్మ యోగి ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించామని... రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారన్నారు. వివిధ వర్చువల్ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియేంటేషన్ తీసుకుంటూ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారో... అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక తాగునీటి సమస్యను నివారించే విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్ష సందర్భంగా పట్టణాల్లో తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడడంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. రాయలసీమలో రెండు మున్సిపాల్టీల్లో కొద్దిపాటి తాగునీటి సమస్య ఉందని.. దాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక విశాఖ నగరంలో కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయిందని.. తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాల్లో కానీ.. పల్లెల్లో కానీ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు పడ్డాయని నిర్లక్ష్యంతో ఉండొద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వాములను చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..

చెప్పినట్లు తెలిపారు.వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు.హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్‌అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

# కేంద్రం నిధులిస్తే గత పాలకులు పేరు పెట్టుకుని అసంపూర్తిగా వదిలేశారు

❖ కూటమి ప్రభుత్వంలో 15 అసంపూర్తి భవనాలు పూర్తి చేస్తున్నాం ❖ రూ.5. 04కోట్లతో 14 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించాం ❖ క్షుద్ర రాజకీయాలను ఉపేక్షించేది లేదు ❖ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ❖ పాపవినాశనంలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ❖ తెలుగురావుపాలెంలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ❖ చిట్టూర్పులో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జగనన్న విలేజ్ క్లినిక్ అని పేరు పెట్టుకున్నప్పటికీ నిర్మాణాలు పూర్తి చేయని ఘనత గత పాలకులకే దక్కిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాల మండలంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ విస్తృతంగా పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. పాపవినాశనంలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం, తెలుగురావు పాలెంలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం, చిట్టూర్పులో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిన నిర్మాణాలు పూర్తి చేయని అసమర్ధ పాలకుల కారణంగా నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా అడుగంటి పోయిందన్నారు. భారత ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ నినాదంతో ప్రతి గ్రామానికి మంజూరు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను గత ప్రభుత్వం 15 భవనాలు అసంపూర్తిగా వదిలేయడంతో కూటమి ప్రభుత్వంలో రూ.కోటికి పైగా నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.5కోట్లకు పైగా నిధులతో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించినట్లు తెలిపారు. గత పాలకుల మాదిరిగా కాలయాపన చేయకుండా తమ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన తొమ్మిది నెలల్లోనే భవనాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థకు కూడా సార్థకత చేకూర్చకుండా, గత ఎమ్మెల్యే నియోజకవర్గంలో 40 గ్రామ సచివాలయాలు, 35 రైతు సేవ కేంద్రాలు అసంపూర్తిగా మిగిల్చారన్నారు. వాటిని పూర్తి చేసేందుకు ఇప్పుడు రూ.15 కోట్లు అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో పల్లె పండుగ 1.0 కార్యక్రమంలో నియోజకవర్గంలో 450కి పైగా సీసీ రోడ్లు, పల్లె పండుగ 2.0, సాస్కి నిధులతో పెద్ద సంఖ్యలో కారు రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. తాజాగా పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో రూ.13 కోట్లతో తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి పవన్ కళ్యాణ్ సాధించిన నిధులతో రహదారులు అభివృద్ధి చేసినప్పటికీ ఇంకా ఆర్.అండ్.బి రహదారులు అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఘంటసాల మండలంలో మరిన్ని రహదారుల అభివృద్ధికి ఇప్పటికే రూ.21 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి పంపినట్లు తెలిపారు. కృష్ణా నది కరకట్ట రోడ్డు అభివృద్ధి ప్రతిపాదన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. వైద్య సేవలు విస్తృత పరిచేందుకు చల్లపల్లి ఘంటసాల మండలాలకు కీలకమైన చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**రాజకీయం ముదిరాక మందు వేస్తా: మండలి**

తాను రాజకీయాలు ఎన్నికల వరకే చూస్తానని, గెలిచాక ప్రజలంతా సమానమనే భావనతో సమాజానికి ఉపయోగపడే రీతిలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం అందిస్తానన్నారు. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోరే పేదలకు పార్టీలకు అతీతంగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కొంతమందిలో రాజకీయ పిచ్చి మొదలైందని, వారిలోని పిచ్చి ముదిరాక తగిన మందు వేస్తానన్నారు. రాజకీయాల్లో విశాల దృక్పథం ప్రతి ఒక్కరికి అవసరం అన్నా రు. విషయాల దృక్పథం కొరవడి వ్యవహారం చేస్తే కచ్చితంగా తగిన మందు వేయడం ఖాయమన్నారు. క్షుద్ర రాజకీయాల గురించి ఆలోచించకుండా విశాలమైన ఆలోచనలతో విశాలమైన ఆలోచనలతో ముందుకు సాగాల న్నారు. మంచి పని చేస్తే ప్రజలు హర్షిస్తారని వేరే వ్యవహారాలు చేస్తే ప్రోత్సహించేది లేదన్నారు. మంచి పని కోసం తన వద్దకు వస్తే మనసులో పెట్టుకుంటానని చెడ్డ పని కోసం వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సమున్నత ఆశయాలతో జనసేన పార్టీని స్థాపించారని, రాష్ట్రం నుంచి ఒక దుర్మార్గ పరిపా ల న తరిమికొట్టేందుకు కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. సంకుచిత భావాలకు ఆస్కారం లేదని తన వద్దకు సంకుచిత పనులకు రావద్దని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి పనులకు తన నుంచి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్, వైస్ చైర్మన్ పరిశే చలపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీటీసీలు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సిద్ధినేని కుమార్ రాజా, గుత్తికొండ ట్రస్ట్ అధ్యక్షులు గుత్తికొండ కళ్యాణ్, మాజీ సర్పంచులు కుంపటి అనిత, గాజుల నాగ శ్రీనివాసరావు, రాచూరి ప్రసాద్ బాబు, మునిపల్లి బుజ్జి, పైడిపాముల నెహ్రూ, ఆరుంబాక రవి, నీటి సంఘం బోలెం నాగేంద్ర, సొసైటీ పర్సన్ డొక్కు భీమరాజు, పంచాయతీ రాజ్ శాఖ డీఈ పగడాల సురేష్, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు, ఏఈ బ్రహ్మానంద బాబు, పంచాయతీ ప్రత్యేక అధికారి పుప్పాల శ్రీనివాసరావు, కార్యదర్శులు రాజశేఖర్, సుధాకర్, వీఆర్ఓలు బాబురావు, కోటేశ్వరరావు, మండల వైద్య అధికారిణిలు డాక్టర్ సాయి శరణ్య, డాక్టర్ అనిత, ఎం.ఎల్.హెచ్.పీ.లు కళ్యాణి, కృష్ణవేణి, ఆయేషా బేగం, నాయకులు సుగ్గన పవన్ కుమార్, కొండవీటి కృష్ణమూర్తి, శ్రీనివాస్, కుంపటి సుబ్బారావు, కుంపటి ప్రవీణ్, ఆరుంబాక రాజేష్, కొండా బాబురావు, తుంగల రంగయ్య, కలకండ రాము, కొండవీటి ఏడుకొండలు, కుంపటి చిట్టిబాబు, జొన్నకూటి కిరణ్, పేటేటి ప్రవీణ్, రవి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు విక్కుర్తి పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంక గ్రామానికి చెందిన బచ్చు నాగ మల్లేశ్వరరావు (బుజ్జి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం కోడూరు మండలం బడేవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బడే పిచ్చయ్య మేనల్లుడు గుడివాక రాంప్రసాద్ మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన విక్కుర్తి శ్రీనివాసరావు, రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్డీపీఎస్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

జిల్లాలో పోలీసులు స్వాధీనం చేసుకునే మాదకద్రవ్యాలను భద్రంగా నిల్వ చేసేందుకు నిర్మిస్తున్న నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం పరిశీలించారు.స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ వెనుక భాగంలో నిర్మిస్తున్న ఈ భవనంలో చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా భవనంలో మాదకద్రవ్యాలను భద్రంగా నిల్వ చేసేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట రహదారులు, భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ లోకేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ సత్యకిషోర్ తదితరులు ఉన్నారు.

## మచిలీపట్నంలో 23 చోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మంత్రి కొల్లు రవీంద్ర మరియు డిసిసిబి చైర్మన్ బండి రామకృష్ణ కూటమి నాయకుల చేతుల మీదుగా శంకుస్థాపన**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకుల సారథ్యంలో నగరంలోని 23 ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.నగరంలోని వివిధ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పిన్న వయసులో పద్మావతి మృతి బాధాకరం

❖ కుటుంబానికి తీరని లోటు.. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు ❖ ఘనంగా కుమ్మరిగుంట (నందం) పద్మావతికి నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

పిన్న వయసులోనే కుమ్మరిగుంట (నందం) పద్మావతి మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని మిరియాల కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన పద్మావతి పెద్దకర్మ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పద్మావతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, కథా-నవలా రచయిత నందం రామారావు ద్వితీయ కుమార్తె పద్మావతి ఈ నెల 16వ తేదీ రాత్రి గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆత్మీయ అనుబంధాన్ని కలిగి ఉన్న పద్మావతి అకాల మరణం ఎంతో విషాదకరమని పేర్కొన్నారు. కేవలం 48 ఏళ్ల వయసులోనే ఆమె కన్నుమూయడం కుటుంబానికి భరించలేని విషాదమని, ఆమె లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిదని సంతాపం వ్యక్తం చేశారు.పద్మావతి భర్త కుమ్మరిగుంట మధు విజయవాడలోని ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, పద్మావతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచెనాని, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన దాసు, కరెడ్ల సుశీల, అక్కు మహతి రాజా, ఆంధ్రప్రభ బ్యూరో రాంప్రసాద్, జిల్లా మేనేజర్ సురేష్ , వార్తాప్రభ ఎడిటర్ వీర్ల శ్రీరామయాదవ్, పల్లె క్రాంతి ఎడిటర్ నాగరాజు, తెలుగు ట్రాక్ ఎడిటర్ కిరణ్, పలువురు పాత్రికేయులు, బంధుమిత్రులు, దూరదర్శన్ విజయవాడ అధికారులు తదితరులు పాల్గొని పద్మావతికి ఘన నివాళులర్పించారు. అనంతరం నందం రామారావు, ఆయన కుమారుడు శ్రీనివాస్, అల్లుడు మధులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





## అంగవైకల్య బాధిత కుటుంబానికి స్వేచ్ఛ ట్రస్ట్ చేయూత

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

ఆపదలో ఉన్న అంగవైకల్య బాధిత కుటుంబానికి స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి చేయూత అందించి సేవా స్ఫూర్తిని చాటుకుంది.నాగాయలంక మండలం కమ్మలమోడు గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ సాయి శ్యామ్ ప్రసాద్ (16) చిన్ననాటి నుంచే అంగవైకల్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. తండ్రి లేకపోవడంతో కుటుంబానికి ఆర్థికంగా అండ లేక, కనీస అవసరాలను తీర్చుకోవడానికి సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.శ్యామ్ ప్రసాద్ కుటుంబ పరిస్థితిని అతని తల్లి స్వేచ్ఛ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు షేక్ రఫీ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం మచిలీపట్నంలో బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు, కూరగాయలతో పాటు రూ.3,000 నగదును అందజేశారు.ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శ్యామ్ ప్రసాద్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంటనే తమ వంతు సహాయం అందించినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలకు దాతలు, ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు.ట్రస్ట్ వ్యవస్థాపకుడు షేక్ రఫీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడమే స్వేచ్ఛ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమన్నారు. భవిష్యత్తులోనూ పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో లంకిశెట్టి వనజ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, ఆశ నాగ మౌనిక, మాదిరెడ్డి బాబా, కే. సుజాత, దుర్గా, కన్యా, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మల్లి, కనపర్తి ఆంథోనీ, రమేష్ (హైదరాబాద్), బోయిన నాగరాజు, నిర్విఘ్న ఇన్‌ఫ్రా చీతిరాల మురళీమోహన్, కే. రాజు, ఎం.డి. భాషి, ఎం.డి. రఫీ, సామ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను బుధవారం ఆకస్మికంగా సందర్శించి ప్రయాణీకులకు అందుతున్న త్రాగునీరు, టాయిలెట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు తనిఖీ చేశారు. అనంతరం ప్రయాణీకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకులతో ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన, మర్యాదగా మాట్లాడుతున్నారా లేదా, బస్సుల సమాచారం సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెంలలో ప్రధానమైన బస్టాండ్‌లు ఉన్నాయని, ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానం ద్వారా తెలుసుకుంటున్నదన్నారు. ఆ ప్రజాభిప్రాయంలో జంగారెడ్డిగూడెం బస్టాండ్ లో టాయిలెట్లపై ప్రయాణీకులు అసంతృప్తి వ్యక్తం చేసారని, వాటిని పరిశీలించేందుకు, ప్రయాణీకుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ చేశానన్నారు. బస్టాండ్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లు శుభ్రం చేయాలన్నారు. ప్రయాణీకులతో ఆర్టీసీ సిబ్బంది మర్యాదగా మాట్లాడుతూ సేవలందించాలన్నారు. గృహ హింస, పోక్సో, మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణ, నిర్మూలనపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటుచేయటమైనది, సదరు నంబర్లను ప్రతీ బస్టాండ్, బస్సులో ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా రెడ్డి



గణపవరం నకు బస్సు సర్వీసులు తక్కువగా ఉన్నాయని, సర్వీసులు ఏర్పాటుచేయాలని ప్రజలు కలెక్టర్ ని కోరారు. స్త్రీ శక్తి పథకానికి మహిళల నుండి మంచి స్పందన వచ్చిందని, దీని కారణంగా బస్సులలో రద్దీ పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులను మంజూరు చేసేలోగా, ప్రస్తుతం ఉన్న బస్సుల నుండి కొత్త సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంక్వయిరీ కౌంటర్, త్రాగునీటి సౌకర్యం, రిజర్వేషన్ కౌంటర్, కార్గో, పార్సిల్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సిసి కెమెరాలు గురించి ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్గో, పార్సెల్ కేంద్రం శిధిలావస్థలో ఉండడంతో వాటి వివరాలను ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్ ను ప్రశ్నించగా, కొత్త భవనం నిర్మాణానికి 14 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి పారిశుధ్యం సక్రమంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రమణ, ఆర్టీసీ ప్రాంతీయ అధికారి షబ్నమ్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ కె. వరలక్ష్మి, తహసీల్దార్ స్లీవ్ జోజి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ముడి పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు వెనక్కి తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు




ముడి పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కర రావు,కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఏలూరు అన్నే భవన్‌లో వారు మాట్లాడుతూ దిగుమతి సుంకం తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్‌పామ్, వేరుశన గ,నువ్వుల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశీయ వంటనూనెల ఉత్పత్తి, రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ. 25 వేల ధర లభించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్ణయా న్ని వెనక్కి తీసుకోకపోతే ఆయిల్‌పామ్ రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వినాయక చవితి సందర్భంగా అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక 9వ డివిజన్ ఏడు కాలవల సెంటర్ అమ్మవారి గుడి వద్ద వినాయక వృక్ష కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఆవీజ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, క్లస్టర్ ఇంచార్జ్ మారం అను, డివిజన్ ఇంచార్జ్ పోలమరశెట్టి గోపాల కృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్ పోలమరశెట్టి కృష్ణతో పాటు పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు వైసీపీ సన్నద్ధం

-ఏలూరులో సమీక్ష సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,జిల్లా పార్టీ అధ్యక్షులు,కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీల కులు ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ తదితరులు హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేసేలా ముందస్తు చర్యలు చేపట్టాలని నాయకులు సూచించారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి ఎన్నికల వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని నేతలు భరోసా ఇచ్చారు. సమావేశంలో నగర పార్టీ అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు, తదితర సామగ్రిని మానేపల్లి జగదీశ్వరరావు, మదుపల్లి గోపాల్, యండూరు ప్రణీత్‌ల ఆర్థిక సహాయంతో అందజేశారు. ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఈఓఆర్డీ దుర్గారావు, వై. చంద్రశేఖరరావు, మానేపల్లి సాయికృష్ణ ప్రసాద్, సత్తు కోటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి తదితరులు కార్మికులకు సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా వైద్యులు, అబ్దుల్ సలాం పారిశుధ్య కార్మికులకు రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత, తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం, శుచిశుభ్రత పాటించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో అబ్దుల్ సలాం కూడా కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు.

## కొబ్బరి రైతులకు ఉచిత జీవన ఎరువుల కిట్లు

-కె కన్నాపురంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

కొబ్బరి తోటల్లో దిగుబడి, ఉత్పాదకత పెంచే లక్ష్యంతో కొబ్బరి అభివృద్ధి బోర్డు (జఐదీ), ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు 100 శాతం సబ్సిడీపై జీవన ఎరువులు, సూక్ష్మ పోషకాల కిట్లను పంపిణీ చేశారు. పెదవేగి మండలం కేకన్నాపురంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల పెట్టుబడి భారం తగ్గించి, కొబ్బరి దిగుబడిని పెంచేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. తొలి దశలో మండలంలోని ఐదు గ్రామాల్లో పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. హెక్టారుకు ఏడాదికి రూ. 21 వేల విలువైన పోషకాలను ఉచితంగా అందిస్తున్నామని,గరిష్టంగా రెండేళ్లకు రూ. 84 వేల వరకు రైతులు లబ్ధి పొందవచ్చన్నారు. రైతులు అధికారుల సూచనల మేరకు ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు,అధికారులు, ఉద్యానవన శాఖ సిబ్బంది, పలువురు కొబ్బరి రైతులు పాల్గొన్నారు.

# ఏలూరు మేయర్ పీఠం జనసేనకే ఇవ్వాలి

- జనసేన లేకుండా కూటమి గెలుపు సాధ్యమయ్యేదా?
- జనసేన ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



కూటమిలో భాగస్వామ్య పార్టీలకు సముచిత గౌరవం కల్పించాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు నగర మేయర్ పీఠాన్ని జనసేనకు కేటాయించాలని జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి,ఆర్టీసీ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కోరారు. జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి అంటే ఒక్క టీడీపీ మాత్రమే కాదని, మూడు పార్టీల భాగస్వామ్యం,కార్యకర్తల కష్టం,ప్రజల తీర్పుతో ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కూటమి విజయానికి జనసేన నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని గుర్తించి పదవుల విషయంలో భాగస్వామ్య ధర్మం పాటించాలని కోరారు. ఏలూరు ఎంపీ,ఎమ్మెల్యే స్థానాలతో పాటు మార్కెట్ యార్డు,ఈడా చైర్మన్ పదవులు కూడా టీడీపీకి ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కూటమికి న్యాయం జరగాలంటే మేయర్ పదవిని జనసేనకు ఇవ్వాలని అన్నారు. 2024 ఎన్నికల్లో జనసేనకు జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. జనసేనకు మేయర్ సీటు కేటాయిస్తే తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని, అవసరమైతే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జనసేన గుర్తుపై పోటీ చేసేందుకు కూడా సిద్ధమని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. తాను జనసేనను వీడి మరో పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే పార్టీ శ్రేణులతో చర్చించిన తర్వాతే తీసుకుంటామని తెలిపారు.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపిక,కూటమి సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చించారు. బడేటి చంటి మాట్లాడుతూ.. కూటమిలో చిన్నచిన్న అభిప్రాయ భేదాలు సహజమేనని, ఎన్నికల సమయంలో వాటిని పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. కూటమి అభ్యర్థిని ఎంపిక చేసిన అనంతరం ఆయన విజయానికి అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సమష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు, పలువురు జిల్లా నాయకులు,కార్యవర్గ సభ్యులు,మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవర ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఆత్మీయ భోజనాలతో శ్రామికుల్లో ఉత్సాహం

-గుంపర్రులో ఆటపాటలు.. విజేతలకు చీరల బహుమతి అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



యలమంచిలి, ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తూ పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు తలపెట్టిన ఆత్మీయ భోజనాల కార్యక్రమం సోమవారం యలమంచిలి మండలం గుంపర్రు గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా శ్రామికులకు వివిధ ఆటలు, పోటీలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఆటల పోటీలు, లక్కీ డ్రా లో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలను బహుమతులుగా అందజేశారు. శ్రామికులు ఆట పాటలతో సరదాగా గడుపుతూ ఆనందాన్ని పంచుకున్నారు. మంత్రి నిమ్మల రామానా యుడు ఫోన్ ద్వారా శ్రామికులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబా లకు అండగా నిలుస్తోందని, శ్రామికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. శ్రామికులంతా కలిసికట్టుగా భోజనాలు చేస్తూ ఐక్యతను చాటడం అభినందనీయ మన్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానా యుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, జడ్డు రాజేష్, చిట్టూరి సీతారామాంజనేయులు, ఈతకోట శేషగిరి , బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్, తదితరులు, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

ప్రజా భూమి-కుక్కునూరు

కుక్కునూరు మండల పరిధిలోని అమరవరం ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో నాగరాజు మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన వేడివేడి ఆహారాన్ని అందించాలని అలాగే ఈరోజు చేసిన మెనూ ప్రకారం భోజనం కూరలు చాలా రుచికరంగా ఉన్నాయని ఆ విధంగానే ప్రతిరోజు మంచి భోజనం అందించాలని అప్పుడు మాత్రమే విద్యార్థులు చక్కగా చదువుకోవడానికి ఆసక్తి చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు ,పంచాయతీ కార్యదర్శి మహేష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు గ్రంథాలయ ఉద్యోగులకు పదోన్నతి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రికార్డు అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ముగ్గురికి గ్రేడ్-3 గ్రంథపాలకులుగా పదోన్నతి లభించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, కార్యదర్శి ఎం. శేఖర్ బాబు పదోన్నతి ఉత్తర్వులను జి. బాలరాజు (గొల్లలకోడేరు), జి. అనిత (యర్నగూడెం), కె. నాగరోజామణి (ఏలూరు డీసీఎల్)లకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని చైర్మన్ నాగరాజు అభినందించారు. అనంతరం పదోన్నతి పొందిన ఉద్యోగులు చైర్మన్, కార్యదర్శులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు, గ్రంథాలయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు ప్రాధాన్యం.. అన్యాయం జరగకుండా చూస్తాం

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అమరావతి-ఖరగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో భూములు, ఇళ్లు నష్టపోకుండా చూడాలని జంగారెడ్డిగూడెం మండలంలోని బయ్యనగూడెం, సీతంపేట, వీరన్నగూడెం,సరిపల్లి గ్రామాల ప్రజలు ఎంపీని కోరారు. ఈ విషయంపై జాతీయ రహదారుల అధికారులతో, కేంద్ర మంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. నేవీ ఆయుధ డిపో కోసం భూములు కోల్పోతున్న బోడిగూడెం గ్రామస్థులు కూడా ఎంపీని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి,న్యాయమైన పరిహారం,హామీల అమలు తర్వాతే ముందుకు వెళ్తామని ఎంపీ తెలిపారు. అనంతరం జరిగిన జిల్లా టీడీపీ కార్యవర్గ సమావేశంలో ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలన్నీ సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ప్రకృతి వ్యవసాయం మేలుకోలు పరిశీలిస్తున్న థాయిలాండ్ బృందం

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో అంతర్జాతీయ ప్రతినిధులు బృందం పర్యటన - ప్రకృతి వ్యవసాయంపై హర్షం. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం ( ఏ పీ సీ ఎన్ ఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, వివిధ రకాలు పంటలు, సాగు మోడళ్లను అధ్యయనం చేయడానికి ఇండోనేషియాకు చెందిన 'అస్టుంగ్‌కారావే ఆర్గనైజేషన్' నుండి 9 మంది సభ్యులు, థాయిలాండ్‌కు చెందిన 'బోర్డర్‌లెస్ ఫౌండేషన్' నుండి ఇద్దరు సభ్యులు బృందం సెప్టెంబరు 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా మూడవ రోజైన ఈ రోజు (బుధవారం) ప్రతినిధులు బృందం పెదవేగి మండలంలోని గోకినేపల్లి గ్రామాన్ని సందర్శించింది. అక్కడ ప్రకృతి జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ తన స్వంత పొలంలో పండిస్తున్న 5 రకాలు దేశీ వరిరకాలను చూపిస్తూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. కొప్పాకగూడెం గ్రామానికి చెందిన రైతు కళా చంద్రరావు పండిస్తున్న కూర గాయలు సాగు మోడల్‌ను కూడా సందర్శించారు. ఇక్కడ ప్రతినిధి బృందంతో జిల్లా వ్యవసాయ జేడి షేక్. హబీబ్ భాషా జిల్లాలో అమలు కాబడుచున్న వ్యవసాయ విధానాలు, ప్రకృతి వ్యవసాయం విస్తరణ గురించి వివరించి వారితో చర్చించుట జరిగింది. తదనంతరం పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామంలో రైతు రంగయ్య నిర్వహిస్తున్న 5-లేయరు ఉద్యానవన పంటలు నమూనా ఫీల్డ్‌ను బృందం సందర్శించింది. కొబ్బరి, కోకో,వక్క, చేమదుంప, పసుపు, కంద మొదలైన పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సమగ్రంగా ఏ విధంగా పండిస్తున్నారో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతినిధులు బృందం తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అమలు తీరుపై ప్రత్యేక హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రతినిధులు బృందంతో పాటు జిల్లా వ్యవసాయ జేడీ షేక్ హబీబ్ భాషా, ప్రకృతి వ్యవసాయ జిల్లా పప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్, అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజరు షేక్ మహబూబ్ వలీ, నవీన, పద్మనాభం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు కళా చంద్రరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## దసరా ఆఫర్ ప్రకటించిన ఎంపీడీవో



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆగిరిపల్లి మండలంలో ప్రతిరోజూ తిరిగే స్వచ్ఛ రథానికి ప్లాస్టిక్, అట్టలు, పేపర్లు, పుస్తకాలు తదితర వ్యర్థాలను ఎక్కువ పరిమాణంలో అందించే వారి పేర్లను నమోదు చేసి, దసరా రోజున లాటరీ ద్వారా బహుమతులు అందించనున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. లాటరీలో మొదటి బహుమతిగా డిన్నర్ సెట్, రెండో బహుమతిగా విద్యుత్ కేటిల్, మూడో బహుమతిగా వాటర్ బాటిళు అందించనున్నట్లు చెప్పారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ రథం సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్వచ్ఛత నీ చిరునామా ఎక్కడ.?

**చింతలపూడిలో రోడ్డుపైనే చెత్త కుప్పలు.**
**పోస్టుమార్టం కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజల అవస్థలు.**

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి.
చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. స్థానిక పోస్టుమార్టం కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో రహదారిపైనే ఇష్టారాజ్యంగా చెత్తాచెదారాన్ని పారబోయడంతో అటుగా వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై పెద్ద ఎత్తున పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. రోజూ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలతో వచ్చే బంధువులు, సిబ్బంది ముక్కు మూసుకుని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. చెత్త కుప్పల వల్ల ఈగలు, దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి పరిసర ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో స్వచ్ఛతను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నగర పంచాయతీ అధికారులు స్పందించి, రోడ్డుపై పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించి, అక్కడ మళ్లీ చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడే కిసాన్ మేళా



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆగిరిపల్లి మండలంలోని రైతుల కోసం గురువారం వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి జె. భవాని తెలిపారు. ఆగిరిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని మాదల సత్యకుమార్ మామిడి తోటలో జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పంటల సాగు, ఉద్యాన పంటలపై సూచనలు అందించనున్నారు. మండలంలోని వ్యవసాయ, ఉద్యాన శాఖల రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని భవాని కోరారు.

## ఊబలంకలో పోలింగ్ కేంద్రాల పరిశీలించిన ఎన్నికల అధికారి నవ్య



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్నికల రోల్ పరిశీలకురాలు, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి, ఎండి బి.నవ్య బుధవారం రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలోని 71, 72 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, నమోదుల స్థితి, ఫారాల స్వీకరణ తదితర అంశాలను ఆమె పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి.సత్యనారాయణ, రావులపాలెం తహసీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్ఓ) బి. ముక్తేశ్వరరావు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ కె. వైత్రీ సెల్వి.



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.
జంగారెడ్డిగూడెం పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు మెరుగైన పౌర సేవలందించడం పురపాలక సంఘాల ప్రధాన బాధ్యతన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీలు, సురక్షిత త్రాగునీరు అందించడం, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, తదితర సేవలను పౌరులకు సక్రమంగా అందించాల్సిన బాధ్యత మునిసిపల్ అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, రోడ్లపై ఎక్కడైనా చెత్త కనపడినా, డ్రైన్లలో మురుగునీరు నిల్వ, ఉన్న, వీధి దీపాలు వెలగకపోయినా, రోడ్ల మరమ్మత్తులు పూర్తికాకపోయినా మునిసిపల్ సిబ్బందిని బాధ్యులను చేస్తాసనన్నారు. పన్నులను లక్ష్యాల మేర వసూలు చేయాలనీ, అదే సమయంలో పౌరులకు మెరుగైన సేవలందేలా చూడాలన్నారు. పౌర సేవలు అందించడంలో విఫలమయ్యారని ప్రజల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే విచారణ చేసి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది తెల్లవారుఝాము నుంచే పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను మునిసిపల్ కమీషనర్ ఉదయం నుండి పర్యవేక్షించాలన్నారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.మునిసిపల్ కమీషనర్ కె. వి. రమణ, తహసీల్దార్ స్లీవ్ జోజి, మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణ అభివృద్ధే ఆయన అజెండా

### స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు
నూజివీడు పట్టణంలో గత 20 సంవత్సరాలుగా కొన్ని వార్డులు, కొన్ని ఏరియాల్లో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్నాయి. ఎన్నో సార్లు టెండర్లు వేసినా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి.విషయం తెలుసుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తమ సొంత నగదు వెచ్చించి 200 విద్యుత్ స్తంభాలు, కండక్టర్, ఇతర సామగ్రి కొనుగోలు చేసి నేడు పనులు ప్రారంభించారు. నేడు ప్రారంభమైన ప్రాంతాలు యానాదుల కాలనీ, గాంధీనగర్, గొడుగువారి గూడెం. లివచ్చే 20 రోజుల్లో పనులు పూర్తి చేసి పట్టణాన్ని కొత్త వెలుగులతో నింపుతామని మంత్రివర్యులు పత్రికా ముఖంగా తెలిపారు. స్థానికుల హర్షం ఎన్నో ఏళ్లుగా చీకటిలో బిక్కుబిక్కుమంటూ గడిపామని, వీధి లైట్లు లేక పాముల బెడద, కుక్కల బెడద, దొంగల భయంతో నిద్రలేని రాత్రులు గడిపామని, నేడు మంత్రి చొరవతో చీకట్లు పోయి వెలుగులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత పాలకులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇదిగో చేస్తాం, అదిగో చేస్తాం అంటూ కాలయాపన చేసి చీకట్లో నెట్టేశారని, దూరదృష్టి, మంచి మనసున్న మంత్రి రాకతో పట్టణ రూపురేఖలే మారుతున్నాయని అన్నారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ లైటింగ్, ఇండోర్ స్టేడియం, త్రాగునీటి సదుపాయాలు. 20 ఏళ్లుగా లేని విద్యుత్ స్తంభాలను సొంత నగదుతో నిర్మిస్తున్న మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని పట్టణ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు మండలంలో సమస్య ఆత్మక ప్రాంతాలు పరిశీలించిన నూజివీడు డిఎస్పి.



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.
ఏలూరు జిల్లా లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, యొక్క ఆదేశాలపై దెందులూరు మండలం లో సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన నూజివీడు డీఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్, పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, దెందులూరు ఎస్ఐ వెంకట కుమార్.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ముందస్తు భద్రతా చర్యలలో భాగముగా ఇందులో భాగంగా దెందులూరు మండలంలో ఉన్న సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో శాంతిభద్రతల పరిస్థితి, గతంలో చోటుచేసుకున్న వివాదాలు, తదితర అంశాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు డిఎస్పీ ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో వివాదాలకు కారణమైన అంశాలను పరిశీలించి, వాటి పునరావృతికి అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే బైండోవర్ చేయడం వలన వారికి ఒక రకమైన భయం ఏర్పడుతుందని, తద్వారా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగే అవకాశం ఉందని అధికారులకు దిశానిర్దేశం చేసిన నూజివీడు డీఎస్పీ.

# జంప్ రోప్‌లో తాళ్లపూడి విద్యార్థుల సత్తా

### రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ.. జాతీయ స్థాయికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి
పాఠాలతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల మానసిక, శారీరక వికాసం సాధ్యమవుతుందని తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్. సుబ్బలక్ష్మి అన్నారు. రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.అన్నమయ్య జిల్లా పీలేరులోని సాయిబాబా ఉన్నత పాఠశాలలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించిన అండర్-14 రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా తరపున తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. భార్గవ్, ఏ. కేశవ్, కె. స్నేహ దీపిక పాల్గొన్నారు. సైక్లింగ్, ఫ్రీ స్టైల్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జాతీయ స్థాయి పోటీలు అక్టోబర్ 9, 10, 11 తేదీల్లో మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరగనున్నాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున విద్యార్థులు పాల్గొననున్నారు.విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు జి. ధనలక్ష్మి, పి. వెంకటేశ్వరరావు శిక్షణ అందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి, రాబోయే పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు మెరుగైన వసతులే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి వాసంశెట్టి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో రూ.1.78 కోట్లు వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు కూటమి శ్రేణులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్లాన్ గ్రాంట్, రుడా నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రామచంద్రపురం పట్టణాన్ని మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన అనేక ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని మంత్ర పేర్కొన్నారు. పట్టణంలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, మరిన్ని పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ శ్రీకాంత్, ఏఈ సునీల్, వాశంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అక్కల రిశ్వంత్ రాయ్ ,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కట్టా నాగేశ్వరరావు, అక్కల రాగూర్, కడియాల రాఘవన్, సంపత్ సత్యనారాయణమూర్తి, చందాల మల్లిబాబు, చింతాకుల ప్రకాష్, చిక్కాల బాబ్జి, సంధ్యారాణి, దొమ్మలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, సవరం సుధీర్, అల్లం శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, బల్ల శివ, ఏలూరు ఏసుదాస్, ఆప్కో వెంకట్రావు, గున్నం వినోద్ కుమార్, రిమ్మలపూడి శ్రీనివాస్ చౌదరి, పలివెల జగదీష్, దోమలపాటి లాలి ప్రసాద్, సిరిగినీడి దుర్గాప్రసాద్, పసుపులేటి సత్తిబాబు, బరకాటి రాంబాబు,అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## లీడ్ క్యాప్‌ను ప్రక్షాళన చేసి చర్మకారులకు సబ్సిడీ యూనిట్లు మంజూరు చేయాలి



ఏలూరు
లీడ్ క్యాప్‌ను ప్రక్షాళన చేసి చర్మకారుల ఆర్థిక అభివృద్ధికి సబ్సిడీ రుణాల యూనిట్లను వెంటనే మంజూరు చేయాలని జగజ్జీవన్ రామ్ చర్మకారుల కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ చర్మకారులకు ప్రత్యేక శిక్షణ అందించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.చెప్పులు కుట్టే చర్మకారులు,లెదర్ వర్కర్లు, డప్పు కళాకారులకు అర్హత మేరకు సంక్షేమ పెన్షన్లు మంజూరు చేసి,పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో ఇన్‌చార్జిగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటిని కలిసి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు, జిల్లాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్-2047'పై మండల స్థాయి చిత్రలేఖన, వక్తృత్వ పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పాలకొల్లు పట్టణ స్థాయి చిత్రలేఖన, వక్తృత్వ పోటీలు ఎం.ఎం.కె.ఎన్. ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 'వికసిత్ భారత్--2047: భారతదేశం ఎలా ఉండాలి-విద్యార్థుల కలలు' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో పట్టణంలోని 12 పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, ఆలోచనా శక్తిని చిత్రలేఖనం, వక్తృత్వం ద్వారా ప్రదర్శించారు.మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఎన్.వి.జి. శర్మ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భవిష్యత్ భారతదేశంపై విద్యార్థుల్లో అవగాహన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ బీజేపీ తరపున కొల్లికొండ ప్రసాద్, ఉన్నమట్ల కబర్ది, రావూరి సుధ, గవర పవన్ నాయుడు, వేరుకొండ దుర్గాప్రసాద్, నాళం బాబీ, మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, చేగొండి బాబీ, పడవల ఉమా శ్రీనివాస్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎస్. రాధాకృష్ణ, జి. లక్ష్మీనారాయణ, వై.వి. ప్రసన్న, జె. అరుణశ్రీతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటిడిపి నాయకుడికి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు



పోలవరం నియోజకవర్గ ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ కుకునూరు మురళీమోహన్ ని బుధవారం విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ శాలువాతో ఘనంగా సత్కరించారు .రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60 మంది ఈ సన్మానాన్ని పొందగా పోలవరం నియోజకవర్గమైన కుకునూరు మండలానికి చెందిన మురళి మోహన్ కి ఈ సత్కారం అందడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికి పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన అనంతరమే నాకు ఈ సత్కారం లభించిందని కుకునూర్ మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు ఇన్నాళ్లు నేను మండలంలో పార్టీ ఎదుగుదలకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ఉండటమే నాకు ఈ సత్కారం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ కోసం ఐ టీడీపీ అభివృద్ధి కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తానని మురళి స్పష్టం చేశారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల ఆహారం ప్రతిరోజూ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచించారు. బుధవారం ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వడ్లమాను, సీతారాంపురం, నరసింగపాలెం, గ్రామాల్లో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, డాక్టర్ సాయి సుధ, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సంధ్యాప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.సీతారామపురంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మురళీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. కార్యక్రమాల్లో ఆరోగ్య సిబ్బంది, మధ్యస్థాయి వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 01 అక్టోబరు 2026

# వర్మీ కంపోస్ట్ పై అవగాహన

ప్రజాభూమి, పుట్లూరు.



గౌరవ పంచాయతీ రాజ్ అడిషనల్ కమీషనర్ ఆదేశాల మేరకు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ అలివేలమ్మ గారు, ఉప మండల డెవలప్మెంట్ ఆఫీసర్ శివ ప్రసాద్ గారి సమక్షంలో లో పుట్లూరు మండల కేంద్రం లో చెత్తనుండి సంపద తయారు కేంద్రం లో అన్ని పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ కి, మండలం లో అన్ని గ్రామ పంచాయతీ ఫరిది లో ఉన్న హరిత రాయబారులుకు అందరికి వర్మీ కపోస్ట్ మీద అవగాహనా కార్యక్రమం జరిగింది.. ఎంపీడీఓ గారు మాట్లాడుతూ అన్ని పంచాయతీ లు కూడా అక్టోబర్ 31 లోపల 1 టన్ను వర్మీకపోస్ట్ తయారు చేయాలనీ, పశువుల పేడ ని పంచాయతీ కి ఇచ్చులాగున గ్రామం లోని రైతులకి అవగాహన కల్పించాలని, ఆలా రైతులు ఇచ్చిన పశువుల పేడ ద్వారా వర్మీకపోస్ట్ తయారు చేసి, వచ్చిన వర్మీకంపోస్ట్ లో సగం బాగశీ పశువుల పేడ ఇచ్చిన రైతులకి, మిగిలిన సగ భాగం పంచాయతీ కి మిగులులాగున తప్పక కృషి చేసి, పంచాయతీ అభివృద్ధి కి పాటు పడాలని సూచించారు,ఉపమండల అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ ప్రతి రోజు తడి చెత్త ని చెత్త నుండి సంపద తయారు కేద్రం కి తెచ్చి న్యాడో పిట్స్ లో 45 రోజులు పక్షికంగా కుళ్ళబెట్టి వాటిని వర్మీ తొట్టి లల్లో వేసి వానపాముల ద్వారా వర్మీ తీయరు చెయ్యాలని, ప్రతి ఒక్కరూ కూడా నాణ్యమైన వర్మీ ని తయారు చెయ్యాలని హరిత రాయబారులకి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మండలం లోని అందరూ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లకు నిధులు ఏవీ..?

## తల్లికి వందనం డబ్బులపై స్పష్టత ఇవ్వాలి..

## నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలి

## ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ డిమాండ్

ప్రజా భూమి శింగనమల,



పాఠశాలల నిర్వహణకు కేటాయిస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. స్కూల్ కమిటీ--పేరెంట్స్ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' కింద రూ.15 వేలు ఇస్తున్న ప్రభుత్వం, అందులో రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తున్నట్లు చెబుతోందని, ఆ నిధులు పాఠశాలలకు సక్రమంగా అందుతున్నాయా అనే దానిపై స్పష్టత అవసరమన్నారు. 'నాడు--నేడు' కింద 90 శాతం పనులు పూర్తయిన పాఠశాలలకు మిగిలిన నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని కోరారు.నాగులగుడ్డం తండాలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ పనులు నిలిచిపోయాయని, గ్రామంలో నాలుగు నెలలుగా తాగునీటి సమస్య ఉన్నా పరిష్కారం కాలేదని తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల్లోనూ మౌలిక వసతులు,మెరుగుపర్చాలని స్కూళ్లు, గ్రామాల్లో తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# "సుపోషిత భారత్" అందరి లక్ష్యం

## -కిషోర బాలికలకు పౌష్టికాహారం ఎంతో అవసరం-డాక్టర్ ఉషారాణి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నేటి కిషోర బాలికలే రేపటి దేశ భాగ్య విధాతలని వారి ఆరోగ్యం బాగుంటేనే రేపటి నవతరాలు వర్ధిల్లుతాయని లక్ష్మీపురం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉషారాణి, ప్రిన్సిపాల్ నాగమణి పేర్కొన్నారు. సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా బుధవారం స్థానిక అంబేద్కర్ గురుకుల విద్యాలయంలోని కిషోర బాలికలకు నిర్వహించిన "పోషన్ మాహ్ " కార్యక్రమంలో వారు మాట్లాడారు. కిషోర్ బాలికలకు చదువుతోబాటు పౌష్టికహారం అందితేనే మేధస్సుకు సరైన ఫలమని ఆకుకూరలను, తాజా పండ్లను ఇష్టంగాశతిని వారి శారీరక మార్పులను, ఆరోగ్య కరమైన అలవాట్లద్వారా ఎదుర్కోవాలని సూచించారు. పలు ఆరోగ్య విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రాధాన్యత, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. చదువుల రేసులో గెలవాలంటే పోషకాహారమే పదునైనా ఆయుధమని, ఆడపిల్లల ఆరోగ్యం ఇంటికీ వెలుగని వారి ఎదుగుదల దేశానికి భాగ్యంగా భావించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ముస్తఫా, తిమ్మక్క, గురుకులం స్టాఫ్ నర్స్ పద్మజ మాట్లాడుతూ, పోషన్ మాహ్ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్న సంపద అని చిరుధాన్యాలు సిరిధాన్యాలు, ఆకు కూరల శక్తిని అందరికి తెలుపుతూ పోషకాహారాలోపాన్ని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతోబాటు కిషోర బాలికలు పోషకాహారా పదార్థాలతో చేసిన ఆహార పదార్థాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం.. నేలకొరిగిన అరటి తోటలు!

## రెండో, మూడో కోత దశలో పంటకు తీవ్ర నష్టం

ప్రజా భూమి నార్పల



నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామంలో బుధవారం వీచిన బలమైన గాలులకు అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. స్వల్ప వర్షం కురిసిన అనంతరం ఒక్కసారిగా గాలులు బలంగా వీయడంతో అరటి చెట్లు పెద్ద సంఖ్యలో నేలకొరిగాయి. దీంతో రెండో, మూడో కోత దశలో ఉన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.నెలల తరబడి పంట కోసం పెట్టిన పెట్టుబడులు, శ్రమ గాలివాన కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే తోటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతుల్లో ఆర్. నవీన్, కే. వెంకటేష్, ఎం. వెంకటనాయుడు, జీ. వెంకటయ్య తదితర రైతులు ఉన్నారు



# గ్రామీణ విద్యార్థుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంది- మంత్రి కేశవ్

- విద్యార్థులు కృషి పట్టుదలతో ముందుకు వెళితే జీవితంలో విజయాలు సాధిస్తారు
- అధ్యాపకుడిగా మారిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- అవమానాలను అవకాశాలుగా మలుచుకుంటే విజయాన్ని అందుకోవచ్చు...
- ఉరవకొండ పర్యటనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



విద్యార్థులు కృషి పట్టుదలతో ముందుకు వెళితే జీవితంలో విజయాలు సాధిస్తారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి మంత్రి పయ్యావుల కేశవ్... కొంతసేపు అధ్యాపకుడిగా మారి విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి ఉపయోగపడే విలువైన విషయాలను బోధించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని...వాటిని సాధించాలన్న కసి, పట్టుదల, కృషి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. జీవితంలో ఎదురయ్యే అవమానాలు అపజయాలతో కుంగిపోకుండా... వాటినే విజయానికి మెట్లుగా మార్చుకోవాలని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తాను కూడా పాఠశాల స్థాయిలో ఒక సందర్భంలో అవమానాన్ని ఎదుర్కొన్నానని... అయితే ఆ సంఘటనను సవాలుగా తీసుకుని కేవలం మూడు నెలల్లోనే తన సత్తా చాటుకున్నానని మంత్రి పయ్యావుల కేశవ్ విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు."మనల్ని ఎవరైనా తక్కువగా అంచనా వేసినప్పుడు నిరుత్సాహపడకూడదు. అదే మనలోని ప్రతిభను నిరూపించుకునే అవకాశంగా భావించాలి" అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సైతం ప్రతిభలో ఎవరికీ తీసిపోరని... సరైన లక్ష్యం, కష్టపడే తత్వం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చని మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మమేకమై... పాఠ్యాంశాలతో పాటు జీవిత పాఠాలను బోధించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.విజయం అనేది అదృష్టంతో వచ్చేది కాదు... లక్ష్యం, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో సాధించేది...అనే సందేశాన్ని విద్యార్థులకు అందిస్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన ఈ ప్రేరణాత్మక బోధన ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరోసారి అనంతపురం నగరంలో అభివృద్ధి పనులకు శ్రీకారం ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం





అనంతపురం నగర సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. ఈరోజు ఒక్కరోజే నగరంలో రూ. 1.81 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలను అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి నిర్వహించాం. టవర్ క్లాక్ నుంచి రైల్వే స్టేషన్ వరకు రూ. 12 లక్షలతో ఫుట్‌పాత్, రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించాం. రాజా, రమణ, రమేష్ థియేటర్ల వద్ద రూ. 60 లక్షలతో బాక్స్ కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశాం. లక్ష్మీనగర్ రామాలయం వద్ద రూ. 15 లక్షలతో మైనార్టీ కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశాం. 41వ డివిజన్ తిరుమల నగర్‌లో రూ. 8.80 లక్షలతో సీసీ డ్రైన్, కల్వర్టు పనులకు శ్రీకారం చుట్టాం. 48వ డివిజన్ రజకనగర్ బ్రిడ్జి వద్ద రూ. 17 లక్షలతో సీసీ డ్రైన్, సీసీ రోడ్డు పనులు ప్రారంభించాం. 48వ డివిజన్ శాంతినగర్ 1వ క్రాస్‌లో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు భూమిపూజ చేశాం. 48వ డివిజన్ శాంతినగర్ సర్కిల్‌లో రూ. 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశాం. 45వ డివిజన్ సునీతనగర్‌లో రూ. 8.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశాం. ఇటీవలే నగరంలో రూ. 107.71 కోట్లతో తాగునీరు, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అమృత్ 2.0 ప్రాజెక్టులను ప్రారంభించాం. అలాగే హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా రూ. 50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం. రోడ్లు, పార్కులు, వీధి దీపాల అభివృద్ధితో పాటు వచ్చే నెలలో మరో రూ. 160 కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లలో అనంతపురం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అభివృద్ధి విషయంలో రాజీ లేదు. అనంతపురం నగరాన్ని మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందిస్తాం.స్థానిక ముస్లిం సోదరుల విజ్ఞప్తికి స్పందించి, లక్ష్మీనగర్ రామాలయం సమీపంలో రూ. 15 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను బుధవారం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్థానిక ప్రజలు, ముఖ్యంగా ముస్లిం సోదరులు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కమ్యూనిటీ హాల్ కోసం స్థానిక టీడీపీ కార్యకర్త శ్రీ చాపల హరి గారు పలుమార్లు స్థానిక ప్రజలతో కలిసి వచ్చి వినతులు అందించారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని అతి తక్కువ సమయంలోనే ఎంపీ నిధుల ద్వారా ఈ నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషంగా ఉంది. అనంతపురం నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నాం. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు సమకూర్చి, ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తున్నాం. ఈ కమ్యూనిటీ హాల్ స్థానిక ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండాలని, వారి సామాజిక అవసరాలకు వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఎంపీ అంబికా

## ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి ఎస్సీలకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఎస్సీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎంతో మంది ఎస్సీలకు చెందిన పేదలు వున్నారు వీరికి సంబంధించిన భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా రివ్యూ నిర్వహించి ఎస్సీల భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. చిన్నచిన్న భూ సమస్యలు అధికారులు పరిష్కరించినట్లయితే బాధితులు ఎటువంటి గొడవలకు దిగే అవకాశం ఉండదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. పలువురు డివిఎంసి సభ్యులు మాట్లాడుతూ.... జిల్లాలో డప్పు కళాకారులకు ఇచ్చే విధంగా ఉరుముల కళాకారులకు కూడా పెన్షన్ మంజూరు చేయాలన్నారు. నెలలో ఒకరోజు ఎస్సీ, ఎస్టీ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించాలి. జిల్లాలో కొన్ని చోట్ల ఎస్సీలను దేవాలయాలలోకి ప్రవేశింపచేయలేదు ఈ సమస్య పరిష్కరించాలి. అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి. గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సక్రమంగా నెల నెల జీతాలు ఇవ్వాలి. ఎస్సీ మహిళలు అత్యాచారానికి గురైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పరిహారం ఇవ్వాలని డివిఎంసి సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా గత సమావేశంలో వచ్చిన అంశాలు యాక్షన్ టేకెన్ రిపోర్టుపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు, డివిఎంసి సభ్యులు చిన్నపెద్దన్న, గడ్డం ముత్యాలప్ప, వెంకటేష్, తిరుపాల్, ముసలయ్య, కృష్ణమూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తే ప్రధాన లక్ష్యం -మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

## -పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి-ఆకస్మిక తనిఖీలో ఏపీ ఎస్సీ కమిషన్ సభ్యురాలు ఎన్.టి. రామాంజనమ్మ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



లేపాక్షి మండల పరిధిలోని రాజీవ్‌నగర్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, హాస్టల్‌ను ఏపీ ఎస్సీ కమిషన్ సభ్యురాలు ఎన్.టి. రామాంజనమ్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, భోజనం, వసతి, పారిశుద్ధ్య సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించిన రామాంజనమ్మ విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులతో పాటు విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్‌రూమ్, హాస్టల్ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. వంటగదిలో ఆహార పదార్థాల నిల్వ, వంట పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న మెనూ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడిన ఆమె వారికి అందుతున్న భోజనం నాణ్యత, తాగునీటి సౌకర్యం, వసతి, పారిశుద్ధ్యం, మెనూ అమలు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆత్మీయంగా ప్రశ్నించి వారి ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. విద్యాబోధనలో రాజీపడకుండా ప్రతి విద్యార్థి విద్యాపరంగా రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్, హాస్టల్ సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ హబ్‌కు జై కొట్టిన రైతన్నలు.. పులివెందులలో హోరెత్తిన వందలాది ట్రాక్టర్ల ర్యాలీ

## బీటెక్ రవి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన.. జెండా ఊపి ప్రారంభించిన మంత్రి సవిత, కలెక్టర్ శ్రీధర్

### రాయలసీమ రైతుల భవిష్యత్తుకు హబ్ కీలకమన్న నేతలు





ప్రజాభూమి, పులివెందుల

రాయలసీమ ప్రాంత ఉద్యాన రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' కు పులివెందులలో అపూర్వ మద్దతు లభించింది. అక్టోబర్ 2న మదనపల్లెలో జరగనున్న హబ్ శంకుస్థాపన కార్యక్రమానికి సంఘీభావంగా పులివెందులలో బుధవారం నిర్వహించిన భారీ ట్రాక్టర్ల ర్యాలీ పట్టణాన్ని దద్దరిల్లేలా చేసింది. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మండలంలోని వందలాది మంది రైతులు తమ ట్రాక్టర్లతో తరలివచ్చారు. ట్రాక్టర్లకు పసుపు జెండాలు, జాతీయ జెండాలు కట్టి రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పులివెందుల టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖ మంత్రి, ఉమ్మడి కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మ, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కలిసి జెండా ఊపి ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుంచి వందలాది ట్రాక్టర్లు వరుస క్రమంలో బయలుదేరాయి. పార్నపల్లె రింగ్ రోడ్డు, పూల అంగళ్లు సర్కిల్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పాత బస్టాండ్ వరకు, అక్కడి నుంచి అంబకపల్లి రోడ్డులోని మినీ సెక్రటేరియట్ వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ కొనసాగింది. రోడ్డుకు ఇరువైపులా ప్రజలు, వ్యాపారులు ర్యాలీని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాయలసీమలో పండే టమోటా, మామిడి, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా చంద్రబాబు నాయుడు హార్టికల్చర్ హబ్ ఆలోచన చేశారన్నారు. కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి సదుపాయాలతో రైతు పండించిన పంటకు రెట్టింపు లాభం వస్తుందన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ.. పులివెందుల రైతులు ఎప్పుడూ అభివృద్ధికి సంఘీభావం తెలుపుతారని, హార్టికల్చర్ హబ్ నిర్ణయానికి రైతులు స్వచ్ఛందంగా ఇంత పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది రైతు ప్రభుత్వానికి, రైతు వ్యతిరేక శక్తులకు మధ్య తేడా అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపాఘ్ని నది తీరంలో అక్రమ సాగు.. చర్యలు తీసుకోకుంటే ఆమరణ దీక్ష

## పులివెందులలో ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లా వేంపల్లి మండలంలో పవిత్రమైన పాపాఘ్న నది తీర ప్రాంతాలు ఆక్రమణకు గురవుతున్నాయని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బుధవారం పులివెందులలో ఆర్డీవో చిన్నయ్యను కలిసి ఆక్రమణకు గురైన పాపాఘ్న నదిని కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పాపాఘ్ని నదీ తీరంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేస్తున్నారని, వేంపల్లి నుండి గాలివీడు వరకు, వేంపల్లి నుండి కమలా పురం వరకు సాగు కారణంగా పాపాఘ్న నది కుంటలా మారిపోయింద న్నారు. గతంలో వరదల వల్ల తీర ప్రాంతాలు కొట్టుకుపోయినా తిరిగి అక్రమార్కులు సాగు చేస్తున్నారని ఆరోపించారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నది కలుషితం అవుతోందని, ఇష్టానుసారంగా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం ఉందని, మోటార్ల కోసం ఏరు అంతా కరెంట్ తీగలు లాగడం వల్ల మనుషులు, జంతువులకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పవిత్రమైన పాపాఘ్ని నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అధికారులు వెంటనే సర్వే నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ను కలుస్తానని, అప్పటికీ స్పందన లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టౌన్ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి, వేంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బద్రినాథ్, వేముల మండల అధ్యక్షులు వెంకటేష్, టౌన్ మహిళా నాయకులు అనూష, బాబు, బషీర్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్, శ్యామ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో జన్మదిన వేడుక.. దివ్యాంగులకు అండగా కొర్రపాటి కిరణ్

## 30 మంది దివ్యాంగులకు గృహోపకరణాలు, టైలరింగ్ కేంద్రానికి ఆర్థిక సాయం



ప్రజాభూమి, పులివెందుల

యువ వ్యాపారవేత్త, సేవాతత్పరుడు కొర్రపాటి కిరణ్ కుమార్ 43వ జన్మదిన వేడుకలు పులివెందులలో ఘనంగా, సేవా కార్యక్రమాలతో జరిగాయి. పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కిరణ్ తండ్రి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి కొర్రపాటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే వ్యాపారంలో రాణిస్తూ, తాను సంపాదించిన దానిలో కొంత భాగాన్ని అనాథలు, నిరుపేదలు, వికలాంగులకు అందిస్తున్న కిరణ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు, స్ఫూర్తిప్రదాత అన్నారు. ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల టైలరింగ్ శిక్షణ కేంద్రానికి ఆర్థిక సాయం అందించారు. అలాగే 30 మంది దివ్యాంగులకు గృహోపకరణాలైన స్టీల్ క్యారియర్లను కొర్రపాటి ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వికలాంగులకు స్వీట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు గండ్లూరు భాస్కర్ రెడ్డి, టైలరింగ్ టీచర్ మల్లేశ్వరి, సంఘ కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, శివాజీ, రాజారెడ్డి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ లో ఎన్నికల సందడి.. సభ్యత్వ నమోదు ప్రారంభం

## ఉద్యోగులందరూ రూ.300 తో సభ్యత్వం పునరుద్ధరించుకోవాలని పిలుపు

## తప్పుడు ప్రచారాలను ఖండించిన తాలూకా అధ్యక్షులు గజ్జల జగన్నాథరెడ్డి







ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రస్తుత కార్యవర్గ పదవీకాలం 5-1-2027 తో ముగియనున్న నేపథ్యంలో తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు ఈ ప్రక్రియ చేపట్టారు. రాష్ట్ర ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ డి.వి.రమణ నాయకత్వంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పులివెందుల తాలూకా అధ్యక్షులు గజ్జల జగన్నాథరెడ్డి, ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్ నేతృత్వంలో సభ్యత్వ నమోదు జరుగుతోంది. ప్రతి సభ్యునికి రుసుము రూ.300 గా నిర్ణయించారు. పులివెందుల తాలూకా ఉద్యోగులు అందరూ రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తప్పనిసరిగా సభ్యత్వం నమోదు చేసుకుని రసీదు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కొందరు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. బురదజల్లే కార్యక్రమాలకు తాము దూరంగా ఉంటామని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజాస్వామ్యబద్ధంగా, నిష్పక్షపాతంగా, సజావుగా జరగాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికలు ఎవరి ఆధ్వర్యంలో జరిగినా గెలుపోటములను నిర్ణయించేది పులివెందుల ఉద్యోగులేనని అధ్యక్షులు జగన్నాథరెడ్డి, ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్ పేర్కొన్నారు. ఉద్యోగులు అందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విధిగా పాల్గొని సహకరించాలని కోరారు.

# సామాజిక వనాలను పెంచాలి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

వనమహోత్సవం ముందస్తు వేడుకలను ప్రారంభించి ఘనంగా నిర్వహించిన పుల్లివీడు పాఠశాల ఉపాధ్యాయులు. వనమహోత్సవం ముందస్తు వేడుకలను పుల్లివీడు ప్రాథమికోన్నత పాఠశాల నందు నాగరాజు హెచ్ఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వేప చెట్టు నుఅలంకరించి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు లేనిదే బ్రతుకే లేదు మానవజాతికి నదికే లేదు, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటిగ్రామాల్లో సామాజిక వనాలను పెంచాలని పిలుపునిచ్చారు.

# పోరుమామిళ్ల మెయిన్ రోడ్డులో డివైడర్ పనులపై అయోమయం.. ప్రజల భద్రతపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆందోళన

## బస్టాండ్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు డివైడర్ పనులు ఎందుకు నిలిపివేశారంటూ ప్రశ్నలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు, డివైడర్ పనులపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. బస్టాండ్ సమీపం నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు డివైడర్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మార్గానికి ఇరువైపులా పాఠశాలలు, కళాశాలలు ఉండటంతో విద్యార్థులు, ప్రజల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని డివైడర్ అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు. డివైడర్ మధ్యభాగంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. అలాగే సాయిబాబా ఆలయం సమీపంలో డివైడర్‌కు తగిన క్రింది భాగం సపోర్ట్ లేకుండా నిర్మించారు. చిన్నపాటి వాహనం ఢీకొన్నా డివైడర్ కిందపడే ప్రమాదం ఉంది. అధికారులు నాణ్యతను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజధాని వైపు వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గంలో అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు గంగన్న, ఫణి రావు, ప్రవీణ్, సాగర్ కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహదారి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# యోగతో మానసిక ప్రశాంతతపై అవగాహన

## - ఒత్తిడి నిర్వహణ, ఏకాగ్రతపై విద్యార్థులకు అవగాహన



ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జీయూకేటీ-ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ (సీఈఏ) సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులకు యోగ, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాణాయామం, యోగాసనాలు, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతుల ద్వారా ఒత్తిడి నిర్వహణ, ఏకాగ్రత, మానసిక ప్రశాంతతను పెంపొందించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. యోగ విద్యార్థులు వివిధ ఆసనాలను ప్రదర్శించారు. విద్యార్థులు,అధ్యాపకులు యోగ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డీన్ ఆఫ్ అకాడమిక్స్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. రమేష్ కైలాస్, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి. వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరంఒత్తిడిని ఎదుర్కొనే మార్గాలపై ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు.

# దెబ్బతిన్న రహదారితో ప్రయాణికుల ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలోని పోరుమామిళ్ల--కడప ప్రధాన రహదారిపై బండి కనుమ మలుపు వద్ద రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా రహదారి దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు తెలిపారు. మాచుపల్లి గ్రామానికి చెందిన మల్లు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. సిద్ధవటం నుంచి మాచుపల్లి మీదుగా కడపకు తక్కువ దూరంలో చేరుకునేందుకు ఈ రహదారిని మాచుపల్లి, సిద్ధవటం, గొల్లపల్లి, లింగంపల్లి, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు నిత్యం వినియోగిస్తున్నారని తెలిపారు. బండి కనుమ మలుపు వద్ద రహదారి దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ డీఈ నాగేంద్రను వివరణ కోరగా.. బండి కనుమ మలుపు వద్ద దెబ్బతిన్న రహదారిని పరిశీలించి, అవసరమైన మరమ్మతు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# పెన్నా నదిలో చేపల వేటకు వెళ్లొద్దు



ప్రజాభూమి, సిద్ధవటం: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెన్నా నదికి వరదనీరు చేరడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ప్రజలు నదిలోకి దిగవద్దని రెవెన్యూ, పోలీసు అధికారులు హెచ్చరించారు. సిద్ధవటం మండలం లింగంపల్లి సమీపంలోని పెన్నా నది ఊబి ప్రాంతంలో కడప నగరానికి చెందిన కొంతమంది వ్యక్తులు చేపలు పట్టేందుకు నదిలోకి దిగేందుకు ప్రయత్నించగా బుధవారం వీఆర్ఏ కిషోర్ అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో గతంలో పలువురు ఊబిలో చిక్కుకుని మృతి చెందిన ఘటనలు ఉన్నాయని, నదిలోకి దిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అంతేకాకుండా పెన్నా నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరపడం వల్ల అక్కడ భారీ గోతులు ఏర్పడ్డాయని, ప్రస్తుతం నీరు చేరడంతో అవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వీఆర్ఏ కిషోర్ పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్సై హారిక మాట్లాడుతూ లింగంపల్లి పెన్నా నది సమీపంలో కొంతమంది చేపలు పడుతున్నట్లు వీఆర్ఏ ద్వారా సమాచారం అందిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని ఊబిలో పడి కొంతమంది మృతి చెందిన ఘటనలు ఉన్నందున ప్రమాదాలను నివారించేందుకు సిబ్బందిని అక్కడికి పంపి, ఎవరూ నదిలోకి దిగకుండా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# అపరిశుభ్రతతో కడపాయపల్లె ఎస్సీ కాలనీ వాసుల అవస్థలు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం కడపాయపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం లోపించి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు రహదారుల్లో చెత్త, అపరిశుభ్రత పేరుకుపోయినా తొలగింపు చర్యలు చేపట్టడం లేదని బుధవారం తెలిపారు. రాత్రి వేళల్లో వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో విషపురుగులు సంచరిస్తున్నాయని, దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నవీన్‌ను వివరణ కోరగా.. పారిశుద్ధ్యం లోపించిన విషయం వాస్తవమేనని తెలిపారు. రెండు రోజుల్లో చెత్తను తొలగించి, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేస్తామని చెప్పారు. వీధి విద్యుత్ దీపాల సమస్యను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్వచ్ఛ రథ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం పరిధిలోని ఈ కొత్తపల్లి, చంద్రగిరి, మోట్నూతల పల్లి, గ్రామాలలో బుధవారం వచ్చే రథం గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామాలలోని ఇళ్లలో ఉన్న పాత సామాన్లకు, పాత అట్ట ముక్కలు, పాత పైపులు, ఇనుప సామాన్లు, సరిపడు తినుబండారాలు, చక్కెర, పిల్లలకు కురుకురే ప్యాకెట్లు, లేస్ ప్యాకెట్లు, ఇవ్వడం జరుగు తుందని గ్రీన్ అంబాసిడర్ ఎరుకలయ్య, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొని స్వచ్ఛరథం ద్వారా గ్రామాలలో పర్యటించి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కలిగించారు. ఈ సందర్భంగా గ్రామాలలో తిరుగుతూ ఎక్కడపడితే అక్కడ వేస్తూ వస్తువులు పడేయకుండా ఇండ్లలోనే పెట్టుకుంటే ఈ స్వచ్ఛ రథం వచ్చినప్పుడు రాష్ట్ర సామాన్లు ఇచ్చి మీకు కావలసిన సరుకులు తీసుకోవచ్చు అన్నారు. దీనివల్ల ఎంతో మేలు జరుగుతుందని వారు ప్రజలకు వివరించారు.

# షాపు గదుల వేలంతో అదనపు ఆదాయం

## - 8 షాపు గదులకు నెలకు రూ.2.09 లక్షల ఆదాయం



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లోని 8 షాపు గదులకు బుధవారం స్థానిక పట్టణంలో బహిరంగ వేలం నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పీవీ రమణ, పర్యవేక్షణకు విచ్చేసిన శ్రీ కొండ గంగమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. మారుతీ ప్రసాద్ సమక్షంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించారు. బహిరంగ వేలం ద్వారా 8 షాపు గదులకు నెలకు మొత్తం రూ. 2,09,900 ఆదాయం వచ్చింది. గత నెలలో వచ్చిన రూ. 1,74,914తో పోలిస్తే ఈసారి రూ. 34,986 అదనపు ఆదాయం సమకూరింది. దేవస్థానానికి మరింత ఆదాయం సమకూరేలా బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. దేవస్థాన ఆదాయ వనరుల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండి క్షేత్రం చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు సునీల్, వరాలు, రవణమ్మ, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 8

గురువారం 01 అక్టోబరు 2026


## శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి గజ, సింహ వాహనాల విరాళం..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి బంగారు పూత పూసిన గజ వాహనం, సింహ వాహనాలను దాతలు విరాళంగా సమర్పించారు. బుధవారం ఉదయం ఆలయ వాహన మండపం వద్ద ఈ వాహనాలను దాతలు ఆలయ అధికారులకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన పి.వి. లక్ష్మీ రెడ్డిసింహ వాహనాన్ని, పి.వి. దివ్య ప్రియాంక గజ వాహనాన్ని ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మికి అందజేశారు. సుమారు రూ.40 లక్షల విలువైన బంగారు పూత పూసిన ఈ రెండు వాహనాలను దాతలు సమర్పించారు. ఈ రెండు వాహనాలను స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా వాహన మండపంలో గజ వాహనం, సింహ వాహనాలకు ఆలయ అర్చకులు పసుపు, కుంకుమ, పుష్పమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి సేవకు వాహనాలను సమర్పించడం పట్ల దాతలు భక్తి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దాతలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించి, స్వామివారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ దీక్షితులు, నారాయణ చార్యులు, ఇతర అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## యువతలో నాయకత్వ పటిమ, నైపుణ్యాభివృద్ధియే లక్ష్యం!!

### ఎం బి యు , 'యంగ్ ఇండియన్స్' కీలక భాగస్వామ్యం!!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
మోహన్ బాబు విశ్వవిద్యాలయం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీకి చెందిన 'యంగ్ ఇండియన్స్' ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. చంద్రగిరి మండలం, ఏ. రంగంపేట సమీపంలోని శ్రీ సాయినాథ్ నగర్ ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబియు వైస్ ఛాన్సలర్ పివి రమణ , రిజిస్ట్రార్ సారథి , డీన్ డాక్టర్ ఎస్. బాబు దేవసేనాపతిలు యంగ్ ఇండియన్స్ తిరుపతి ఛాప్టర్ ప్రతినిధులు డి. నితిన్, యంగ్ ఇండియన్స్ తిరుపతి ఛైర్ హర్షద్ బాషాలు ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పి.వి. రమణ మాట్లాడుతూ ?విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు వారిలోని నాయకత్వ పటిమను, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ భాగస్వామ్యం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. యువతలో సామాజిక స్పృహను పెంపొందించడం ద్వారా దేశాభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రతి ఏటా విద్యార్థులను 'యువ' వేదికలో భాగస్వాములను చేయనున్నారు. విద్యార్థులు స్వయంగా వినూత్న ప్రాజెక్టులను రూపకల్పన చేయడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జాతీయ, ప్రాంతీయ స్థాయి సదస్సులలో పాల్గొనేలా ప్రోత్సహించడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో సిఐఐ రీజినల్ డైరెక్టర్ దేవ్ జ్యోతి, ఎంబియు ఫైనాన్స్ డైరెక్టర్ రవిశేఖర్ , యంగ్ ఇండియన్స్ తిరుపతి బ్రాండింగ్ కో–ఛైర్ తౌఫీక్ అహ్మద్, యంగ్ ఇండియన్స్ తిరుపతి లెర్నింగ్ ఛైర్ శ్రీఖర్ లతో పాటు సిఐఐ ఎంబియు డీన్ డాక్టర్ ఎస్. బాబు దేవసేనాపతి, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి పదవీ విరమణ..!

### తోటి అధ్యాపకులు ఆమె సేవలను కొనియాడుతూ ఘన సన్మానం..



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల (చంద్రగిరి)
తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వి.ఉమామహేశ్వరి బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తోటి అధ్యాపకులు,పలువురు ఆమె సేవలను కొనియాడుతూ ఘనంగాసన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల సిబ్బంది,పూర్వ విద్యార్థులు శాలువా కప్పి,పూలమాల వేసి,ప్రత్యేక బహుమతిని అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమం ముగింపులో ఆహ్వానితులు భోజన ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,బంధుమిత్రులు, పాల్గొన్నారు.

## చిత్తూరు ఎస్ వి సెట్ కళాశాల నందు భారీ డ్రోన్ షో

### ఉద్యానహబ్ ప్రాధాన్యం తెలిపేలా ఏర్పాటు – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
రాయలసీమతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉద్యాన హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనల్లో తెలిపారు. ఆ ప్రాజెక్టుతో మన ప్రాంత రూపు రేఖలు ఏవిధంగా మారనున్నాయో తెలిపేలా... తిరుపతి రోడ్ లో ఉన్న చిత్తూరు ఎస్ వి సెట్ వేదికగా సాయంత్రం 6.30 గంటలకు భారీ డ్రోన్ షో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యాన హబ్ ప్రాముఖ్యత, ప్రతిపాదిత ప్రణాళికలపై అందరికీ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. 2026–29 మధ్య మూడు విడతల్లో పది జిల్లాల పరిధిలోని 201 క్లస్టర్లలో ఈ ప్రాజెక్టు అమలు కానుందన్నారు. దీనివల్ల 9.6 లక్షల రైతు కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరడంతో పాటు... 49.3 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకా శాలు లభిస్తాయని వివరించారు. డ్రోన్ షోకు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు

## నరసింగాపురం పాఠశాలల ఆకస్మికంగా సందర్శించిన డీఈవో..!

### విద్యార్థిజీవితంలో క్రమశిక్షణే విజయానికి పునాది: కె.వి.ఎన్. కుమార్..





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నైతిక విలువలు, కష్టపడి పనిచేసే తత్వం ఎంతో కీలకమని జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ అన్నారు. మండల పరిధిలోని నరసింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో నిర్వహించిన ప్రార్థనా సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుపై పూర్తి ఏకాగ్రతతో దృష్టి సారించి, పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా వినడంతో పాటు, పాఠ్యాంశాల్లో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని మరుసటి రోజే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌కు అధిక సమయం కేటాయించడం వల్ల చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని, విద్యార్థులు వాటికి దూరంగా ఉంటూ తమ విలువైన సమయాన్ని చదువుకు, జ్ఞానాభివృద్ధికి వినియోగించుకోవాలని డీఈఓ సూచించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఎస్.ఎస్.సి మిషన్ మార్చ్ 2027ను లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి నుంచే క్రమబద్ధమైన ప్రణాళికతో చదువుకోవాలని, ప్రతిరోజూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే ఆశించిన ఫలితాలను సాధించవచ్చని అన్నారు. చదువుతో పాటు విద్యార్థులు సామాజిక బాధ్యత, ఐకమత్యం, పరస్పర సహకారం, ఇతరులకు సహాయం చేసే గుణం వంటి నైతిక విలువలను అలవర్చుకోవాలని డీఈఓ సూచించారు. భవిష్యత్తులో సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి విద్యతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, నైతిక విలువలు అవసరమని పేర్కొన్నారు. సమయపాలనను జీవితంలో ఒక అలవాటుగా మార్చుకుని, ప్రతి రోజును ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితం విజయవంతమైన భవిష్యత్తుకు మార్గం చూపుతుందని డీఈఓ కె.వి.ఎన్. కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి!!



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
నా ఓటు నాహక్కు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు! ఓటును కాపాడుకోవడం మనందరి బాధ్యత! ఎస్.ఐ.ఆర్ రద్దుకై పోరాడుదాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం..ఓటర్ల చోరీ చేస్తున్న బిజెపి కుట్రను అడ్డుకుందాం అనే నినాదంతో రేణిగుంట వామపక్ష పార్టీలు, ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, గ్రామ పెద్దలతో కలసి రేణిగుంట పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం పార్టీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావణ, సిపిఐ పార్టీ నేత కార్తీక్, సిపిఎం పార్టీ నేత వెంకటరమణ, హరినాథ్, వైసిపి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జనసేన పార్టీ ఇంచార్జ్ మిథున్ శాలి, మాజీ సర్పంచి నగేష్, మాజీ వార్డు సభ్యులు ఎం.జి రాజేష్, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి కుప్పస్వామి, సిఐటియు నేత రాజశేఖర్, ఆటో యూనియన్ నేత దీప, గిరిజన సంఘం నేత మునిస్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు పద్మావతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు భారతి, పద్మమ్మ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను సమావేశంలో వ్యక్తపరిచారు. అక్టోబర్ 2న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా మహాత్మా గాంధీ జయంతి రోజు రేణిగుంట పంచాయతీ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు ర్యాలీగా వెళ్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలియజేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, గ్రామ పెద్దలు కలిసి తీర్మానించడం జరిగిందని రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండలం, వెదళ్లచెరువు ఎస్టీ కాలనీకి చెందిన కొడవల కిరణ్ (30), తండ్రి కె. రామచంద్రయ్య, మద్యానికి బానిసై పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ తెలిపారు. పోలీసులు వివరాల మేరకువెదళ్లచెరువు ఎస్టీ కాలనీకి చెందిన కె. కిరణ్ వ్యవసాయ కూలి పనులతో పాటు అప్పుడప్పుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి తీవ్రమైన మద్యపాన వ్యసనం ఉండటంతో మద్యం మానుకోవాలని భార్య మౌనిక తరచూ వారించేది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చేవి. ఈ క్రమంలో ఈ నెల 28-09-2026 రాత్రి సుమారు 8.50 గంటల సమయంలో కిరణ్ మద్యం మానివేయలేక, జీవితంపై విరక్తితో మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగాడు. ఇంటి ముందు అపస్మారక స్థితిలో పడి ఉన్న కిరణ్‌ను గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో వెంటనే తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో 29-09-2026 సాయంత్రం 4.56 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య చెరుకూరు మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకి అప్పగించారు, తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.హెచ్.ఓ తెలిపారు.

## నా భూమిలో రాతికూసాలు ధ్వంసం చేశారు..!

### అడిగితే చంపేస్తాం అంటున్నారు

### కాపాడాలని ఆడిటర్ మరియు రైతు: కే.పీ. గంగిరెడ్డి..



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
నా భూమిలో రాతికుసాలను ధ్వంసం చేసి, అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని గంగుడుపల్లికి చెందిన ఆడిటర్ మరియు రైతు కె.పీ. గంగిరెడ్డి అన్నారు. చంద్రగిరిలో ఆయన మాట్లాడుతూ గంగుడుపల్లి సర్వేనెంబర్ 365/11, 365/19 లలో నాకు 4.0 ఎకరాలలో మామిడి తోట ఉంది. మామిడి తోటకు రాతి కూసాలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేశాము. ఈ



పెన్సింగ్ ధ్వంసం చేయాలని దురుద్దేశంతో పక్క ప్రణాళికతో గంగుడుపల్లి గ్రామానికి చెందిన బోడిరెడ్డి రూప్ సుందర రెడ్డి, కాంసాని ముని శంకర్ రెడ్డి మరో ఐదు మంది దుండగులు సెప్టెంబర్ 24వ తేదీన అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో 150 రాతి కోస్తాలను ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని చుట్టుపక్కల రైతులు చూసి తెలుపగా నేను మా కుటుంబ సభ్యులు ఉదయం వెళ్లే పరిశీలించగా 150 రాతి కుసాలు ధ్వంసమయ్యాయి. దీనిపై నేను నిందితులను నిలదీయగా మాట్లాడితే చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆయన వెల్లడించారు. రాతికుసాలు ధ్వంసం చేస్తుంటే చూసిన రైతు గురువారెడ్డిని సైతం బెదిరిస్తున్నారని ఆయన వెల్లడించారు. . పక్కన రైతుకు సాయం చేయడం కూడా తప్పంటే ఇది న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు మాకు న్యాయం చేయాలని కేపీ గంగిరెడ్డి కోరారు.



## మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీల సేవలు ప్రశంసనీయం

### చిన్నారుల పోషణలో అంగన్‌వాడీలది కీలక పాత్ర

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
తిరుపతి జిల్లా నాయుడుపేటలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా అంగన్‌వాడీ ఉత్సవాల్లు నాయుడుపేటలోని బోర్డింగ్ స్కూల్, అగ్రహారపేట మెయిన్, ఎల్.ఏ. సాగరం ఎస్.టీ. కాలనీ, అమరగార్డెన్ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లను మరియు సహాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీ–స్కూల్ విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతల పోషణ, ఆరోగ్య పరిరక్షణలోనూ అంగన్‌వాడీ సేవలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. మిషన్ సాక్షం అంగన్‌వాడీ––పోషణ్ 2.0 ద్వారా చిన్నారులు, మహిళల పోషణ, ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజా సేవ స్ఫూర్తితో సమాజంలోని వివిధ వర్గాలకు సేవ చేయడమే సేవా సంకల్ప అభియాన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రశాంతి రాజు, యువ మోర్చా అధ్యక్షులు శ్రీ భాను ప్రకాష్, మాజీ కౌన్సిలర్ శ్రీమతి మౌనిక, బీజేపీ కార్యకర్తలు శ్రీ సుందర్‌రావు, శ్రీ సాయి ప్రవీణ్, శ్రీ గడ్డం శెట్టి వెంకటేశ్వర్లు మరియు జూణా ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో కుటుంబ భాగస్వామ్యం

### ఆలయ విశిష్టత ప్రచార కరపత్రాలను ఆవిష్కరించిన ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయితీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహిమాన్వితమైన శ్రీ మహా మండలేశ్వర స్వామి మహా క్షేత్రం నిర్మాణంలో ప్రతి ఒక్క కుటుంబం భాగస్వామ్యం కావాలని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ పిలుపునిచ్చారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆలయ విశిష్టత ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిర్లింగ స్వరూపుడైన మహామండలేశ్వర స్వామి నాలుగు ప్రాకారాల ఆలయ క్షేత్ర నిర్మాణానికి ప్రతి ఒక్క కుటుంబం భాగస్వామ్యం కావాలన్నారు. కాశి, ఉజ్జయిని, రామేశ్వరం మహా పుణ్యక్షేత్రాల నుంచి పవిత్ర గంగా జలాన్ని, పవిత్ర మట్టిని తీసుకువచ్చి ఆలయ పునాదులు చేస్తామన్నారు. ఒక లక్ష రాతి శిలలతో ఆలయ క్షేత్రం నిర్మాణం నిర్మిస్తామన్నారు ఆ క్రమంలో ప్రతి గ్రామంలోనీ ప్రతి కుటుంబం నుంచి భిక్షాటనగా వచ్చి నీరు మట్టి సేకరిస్తామని తెలిపారు. సేకరించిన నీరు మట్టి నీ ఆలయ నిర్మాణ పునాదులలో కలపడం జరుగుతుందన్నారు.. తిరుపతి చిత్తూరు జిల్లాల పరిధిలోని మండలాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి కుటుంబాన్ని ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం చేయాలనేది మా సంకల్పం అన్నారు. ఒక్కొక్క కుటుంబం నుంచి రెండు ఆలయ నిర్మాణ శిలలు విరాళంగా సమర్పించాలని కోరారు. ఒక్క శిలా కు 1016 రూపాయలు విరాళంగా సమర్పించి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాయల చెరువు ప్రాంతంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా జ్యోతిర్లింగ స్వరూపమైన మహామండలేశ్వర స్వామి ఆలయ క్షేత్రం నిర్మాణం చేపట్టామన్నారు. ఈ ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై క్షేత్ర నిర్మాణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

## విధులకు వీడ్కోలు.. సేవలకు సత్కారం

### పదవీ విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్యకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన ఈశ్వరయ్య బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని ఈశ్వరయ్యను సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఈశ్వరయ్య అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ సహచరులతో స్నేహపూర్వకంగా మెలిగారని తెలిపారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన వివిధ పరిస్థితుల్లో తన అనుభవంతో విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశుతో పాటు విశ్రాంత తహసిల్దార్లు ఎల్.రెడ్డి, హుస్సేన్ భాష, ఇబ్రహీం, నాగరాజు, విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్లు నరసింహమూర్తి, వెంకటరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అమరేంద్ర, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని ఈశ్వరయ్యను ఘనంగా సన్మానించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే సుపోషిత భారత్

### వరికుంట్లలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు -సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే బిజెపి లక్ష్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే దేశంలో 'సుపోషిత భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకుపోతోందని వారు కొనియాడారు.ప్రధాని మోదీ సుదీర్ఘ ప్రజా ప్రస్థానం, పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్', 'పోషణ్ మాసం' వేడుకల్లో భాగంగా బుధవారం కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు. బీజేపీ కాశినాయన మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బుసిరెడ్డి ప్రశాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరికుంట్ల అంగన్‌వాడీ మెయిన్ కేంద్రంలో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తల్లీబిడ్డల సంరక్షణ, ఆరోగ్య సమాజ నిర్మాణమే ధ్యేయంగా జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శారదమ్మ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం కిట్లు, ఆకుకూరలు, చిరుధాన్యాల విశిష్టతను వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక పోషకాహార ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. గర్భిణులు, బాలింతలు రక్తహీనత (ఎనీమియా) బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పిల్లలకు సకాలంలో వ్యాక్సినేషన్ వేయించాల్సిన ఆవశ్యకతపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పోషణ్ అభియాన్', 'మాతృ వందన యోజన' పథకాలు గ్రామీణ పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని నేతలు పేర్కొన్నారు.అనంతరం గ్రామంలో నిస్వార్థ సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశా కార్యకర్తలను నాయకులు, అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నారిశెట్టి సుప్రజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మునీంద్ర యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎదురు నాగార్జున రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, బసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్ర, ప్రతాప్ రెడ్డి, పూర్వ ఎబివిపి నాయకులు ప్రసాద్, రవిచంద్ర, గురయ్య తో పాటు గ్రామ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్

ప్రజా భూమి, కడప సిటీ : బుధవారం కడపజిల్లా కలెక్టర్కార్యాలయంవద్దకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి,కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభు త్వంపై, ఎన్నికల కమిషన్ పై నిరసన తెలిపారు.ఈ స శీదర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను ఆ పదవి నుంచితక్షణమేతొలగించాలని,ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిలిపివేయాలని,తొలగించిన13 కో ట్లకు పైగా ఓట్లను పునర్ధరి శీచాలని,2025 జూన్ తర్వ త నుంచి మొదలుపెట్టిన ఓ టర్ల జాబితాసవరణను పూర్తిగా రద్దు చేయాలన్నారు,ఏ పీలోనే 44 లక్షల ఓట్లు తొల గించడం అన్యాయం అన్నా రు.2024 ఎన్నికల్లో భారీ అ క్రమాలు జరిగాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నా రు.ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సిం గ్ గాను ప్రధాని మోదీ, హోమ్ మంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.కార్యక్రమం అనంత రం ఎన్నికల ప్రధాన అధికా రి జ్ఞానేశ్ కుమార్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ది ష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కడప,పులివెందుల, ప్రొద్దు టూరు,జమ్మలమడుగు అ సెంబ్లీ కోఆర్డినేటర్లు బండి జకరయ్య, ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, శివ మోహన్ రెడ్డి, కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, డిసిసి ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, చాన్ బాషా, సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, డిసిసి కార్యదర్శి అమీర్ భాష, అబతలహ, డిసిసి కోశాధికారి పాలెం హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నందిమండలం వెంకటసుబ్బయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, గోసంగి సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిలాన్ భాష, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్ భాష, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుభాన్ బి, ఐ ఎన్ టి యు సి సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ అలీ ఖాన్, జవహర్ బాలమంచు జిల్లా అధ్యక్షులు పుల్లూరు భాష, శశి, కేకేసి నగర అధ్యక్షులు షామీర్ హుస్సేన్, కేకేసి నగర ఉపాధ్యక్షులు జాబీర్ అలీ, కటిక జిలాన్ భాష, రామకృష్ణ, టోపీ రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య, బద్రీనాథ్, రాఘవయ్య, సురేంద్ర, అమర్నాథ్ రెడ్డి, షబానా, సంతోష మ్మ, సులోచనమ్మ, జోహుర్, అబిద్ ఖాన్, నాసిర్ ఖాన్, రఫీఖ్ ఖాన్ ఎన్ఆర్ఐ, ఫారుక్, షేక్ కలందర్, షేక్ మహమ్మద్ గౌస్, యూసుఫ్, ఇర్ఫాన్, రహమతుల్లా, మస్తాన్ వల్లి, ప్రవీణ్, సునీల్ కుమార్, వివేక్, దేవరాజ్, సుధీర్, జబివుల్ల, అబ్దుల్ ,సాయి, శివ ,గంగాధర్ , ఫర్హాత్, జాకీర్, ఖయ్యూం, సమీరుద్దీన్, అఫ్జల్, అన్సార్ అలీ, రిజ్వాన్, ఆరిఫ్, సమీ, సుహాన్, ఆఫ్రిది,మహమ్మద్ హుస్సేన్, శివ, ఇంతియాజ్, ఖాదర్ వలీ, జాబీర్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీ ఇవ్వండి.. పరిశ్రమలను ఆదుకోండి

- 2019 నుంచి పెండింగ్‌లో ఇన్సెంటివ్ సబ్సిడీ బకాయిలు
- 10 వేల కుటుంబాలకు పవర్‌లూమ్, కుటీర పరిశ్రమలే జీవనాధారం
- విద్యుత్ సమస్యను పరిష్కరించాలి.. కలెక్టర్‌కు వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేసి పవర్‌లూమ్, కుటీర పరిశ్రమలను ఆదుకోవాలని శ్రీ చౌడేశ్వరి పవర్‌లూమ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బుధవారం పట్టణంలోని సాయి తేజ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పవర్‌లూమ్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూపురం పట్టణం, పరిసర ప్రాంతాల్లో సుమారు 10 వేల కుటుంబాలు పవర్‌లూమ్, కుటీర పరిశ్రమలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ పరిశ్రమలు వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రోత్సాహకాలు సకాలంలో అందకపోవడంతో పరిశ్రమదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా 2019 సంవత్సరం నుంచి రావాల్సిన ఇన్సెంటివ్ సబ్సిడీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఏళ్ల తరబడి సబ్సిడీ కోసం ఎదురుచూస్తున్న పరిశ్రమదారులకు బకాయిలు అందకపోవడంతో ఆర్థిక భారం పెరిగిందన్నారు.



పరిశ్రమలను కొనసాగించేందుకు, కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా కొత్తగా పవర్‌లూమ్ పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారికి జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి సబ్సిడీ మంజూరు లేఖలు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం సకాలంలో అందాల్సి ఉందన్నారు. అర్హత ఉన్న పరిశ్రమదారులకు సబ్సిడీ మంజూరు లేఖలను వెంటనే జారీ చేయాలని కోరారు. పవర్‌లూమ్ పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతింటోందని సంఘం ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ అంతరాయాల కారణంగా యంత్రాలు నిలిచిపోవడంతో పని గంటలు, ఉత్పత్తి తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ చేపట్టే మరమ్మతులు, పవర్‌కట్‌లను వారాంతపు రోజుల్లో కాకుండా ప్రతి సోమవారం నిర్వహించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. మిగిలిన పనిదినాల్లో పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పవర్‌లూమ్, కుటీర పరిశ్రమలు బలోపేతమైతే వేలాది కుటుంబాలకు ఉపాధి, ఆదాయం స్థిరపడుతుందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. అందువల్ల సబ్సిడీ బకాయిల చెల్లింపు, కొత్త పరిశ్రమలకు సబ్సిడీ మంజూరు లేఖల జారీ, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# గోమయ ఆధారిత ఉత్పత్తుల తయారీ పై స్వయం సహాయక సంఘం మహిళలకు శిక్షణ కార్యక్రమం.!

ప్రజా భూమి ప్రతినిధి, పాకాల: (చంద్రగిరి) తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం లోని తలారివారిపల్లి,అడుసుపల్లిలో వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి, సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ వెటర్నరీ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో, ఐసీఏఆర్ నార్మ్,హైదరాబాద్ సహకారంతో మహిళలకు గోమయ ఆధారిత ఉత్పత్తుల తయారీపై నిర్వహించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం పాకాల మండల ఏపిఎం రావెమ్మాహన్ సమక్షంలో బుధవారం నిర్వహించారు.శిక్షణ చివరి రోజున గోమయ ఉత్పత్తుల తయారీతో పాటు వాటిని విజయవంతమైన స్వయం ఉపాధి అవకాశంగా మలచుకోవడానికి అవసరమైన మార్కెటింగ్, ఎగుమతులు,యూనిట్ నిర్వహణ,మార్కెట్ అవకాశాల గుర్తింపు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపార రంగంలో 14 సంవత్సరాల అనుభవం కలిగిన తవణంపల్లికి చెందిన విశ్వభారతి నేచురల్స్ వినోద్ రెడ్డి,10 సంవత్సరాల అనుభవం కలిగిన పులిచెర్లకు చెందిన సహజీవనం సంస్థ యువరాజ్ రిసోర్స్ పర్సన్లుగా పాల్గొన్నారు.మహిళలకు మార్కెటింగ్ పద్ధతులు,వినియోగదారులను చేరుకోవడం, ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం,ఎగుమతి అవకాశాలను గుర్తించడం,యూనిట్లను సమర్థవంతంగా నిర్వహించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.చిన్న స్థాయిలో ప్రారంభించిన యూనిట్‌ను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఎలా అభివృద్ధి చేసుకోవాలి,ఉత్పత్తులకు విలువ జోడించి స్థిరమైన ఆదాయ మార్గంగా ఎలా మార్చుకోవాలి అనే అంశాలను వివరించారు.అనంతరం ఆంధ్రా బ్యాంక్ ఈడీపీ ట్రైనర్ సదాశివ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ రకాల బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి రుణాలు,సూక్ష్మ వ్యాపారాల స్థాపనకు లభించే ఆర్థిక సహాయం,రుణాల కోసం దరఖాస్తు విధానం,బ్యాంకింగ్ ప్రక్రియలు తదితర అంశాలను విస్తృతంగా వివరించారు.మహిళలు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయ అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు.అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా.బి.శోభా మణి, ఐసీఏఆర్--నార్మ్,హైదరాబాద్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ఎం.బాలకృష్ణ పాల్గొన్నారు.మహిళలు శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి,గోమయాన్ని విలువైన మార్కెటబుల్



ఉత్పత్తులుగా మార్చడం ద్వారా స్వయం ఉపాధిని పొందడంతో పాటు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు గోమయ ఉత్పత్తుల తయారీ,మాన్యువల్ మౌల్డ్స్ మరియు యంత్రాల వినియోగం,విలువ జోడింపు,మార్కెటింగ్,ఎగుమతులు,యూనిట్ నిర్వహణ మరియు ఆర్థిక వనరుల సమీకరణ వరకు సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణతోనే కార్యక్రమాన్ని పరిమితం చేయకుండా,మహిళలకు ప్రత్యక్షంగా స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించే దిశగా మరో కీలక అడుగు వేశారు.సాయంత్రం పాకాల మండలం లోని తలారివారిపల్లి మరియు అడుసుపల్లి గ్రామాల్లో శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ఏర్పాటు చేసిన రెండు



గోమయ ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్లను ప్రారంభించారు.ఆయా గ్రామాల్లో 15 మంది మహిళల చొప్పున మొత్తం 30 మంది మహిళలు ఈ యూనిట్ల ద్వారా శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి గోమయ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పించారు.శిక్షణ నుంచి ఉత్పత్తి వరకు, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు,మార్కెటింగ్ నుంచి స్థిరమైన ఆదాయం వరకు మహిళలకు అవసరమైన సహకారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.సుజాత, కోఆర్డినేటర్లు డా.ఎస్.శ్వేత కాంతి,డా.పి.మంజరి,డా.రెడ్డి వరప్రసాద్,పాకాల మండల ఏ.పి.ఎం రావెమ్మాహన్,సిసి లు వెంకటముని, రమణారెడ్డి,అమర్నాథ్ రెడ్డి,సంఘమిత్రాలు అరుణ,అలివేలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ యాదవ్ వ్యాఖ్యలపై పులివెందుల పోలీసులకు వైసీపీ ఫిర్యాదు

### వైఎస్ కుటుంబంపై దూషణలకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వినతి



ప్రజాభూమి, పులివెందుల వైఎస్ కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులపై సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు చేసిన సునీల్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలని పులివెందుల సీఐ పురుషోత్తం రాజుకు వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు.మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మాజీ నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ ఓతురు రసూల్, పట్టణాధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ వైస్ చైర్మన్ హాఫిజ్ ఫిర్యాదులో పాల్గొన్నారు.గన్ మెన్ పొందేందుకే సునీల్ యాదవ్ ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని, గతంలోనూ ల్యాండ్ సెటిల్ మెంట్లు, తప్పుడు ఫిర్యాదులతో పోలీసులను తప్పుదోవ పట్టించారని వారు ఆరోపించారు. వైరల్ వీడియోను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్వచ్ఛ రథమును పరిశీలించిన ఎంపీడీవో



ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పరిధిలో పొడి చెత్తకు నిత్యవసరాలను అందజేస్తున్న స్వచ్ఛరథం పనితీరును ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో విన్సెంట్, ఈవో యశ్వంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడి పొడి తడిచేత పై అవగాహన కల్పించారు. దసరా సందర్భంగా ఏర్పాటుచేసిన లక్కీ డీప్ పై ప్రజలకు వివరించారు. వృధా వస్తువులను పడవ వేయకుండా స్వచ్ఛర దానికి అందజేయాలని కోరారు. కార్యక్రమములో పలువురు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు వై ఎస్ ఆర్సిపి నాయకుడు కుటుంబం పై దాడి

### చైర్మన్ ఎన్నిక పై జీర్ణించుకోలేక దాడి

### మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ అనంత వెంకటరామిరెడ్డి



ప్రజా భూమి శింగనమల బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామము నందు నిన్న జరిగిన స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంబంధించి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కావడం జరిగింది ఆ ఎన్నికల్లో విజయం సాధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబంధించి వరకుటి దేవి ఆమె భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్



పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వరకూటి కాటమయ్య ని ఈరోజు ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు ముకుమ్మడిగా ఇంటి దగ్గరికి వచ్చి వారిని విచక్షణారహితంగా కట్టెలతో చేతులతో బూతు మాటలతో దాడి చేయడం జరిగింది వెంటనే 108 ద్వారా వారిని అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ నందు ఎమర్జెన్సీ వార్డుకి తరలించడం జరిగింది దాడి సంఘటన ఫోను ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కి తెలియజేయడంతో వారి వెంటనే వచ్చి వారిని పరామర్శించడం జరిగింది

# ఐదు నిమిషాల్లో.. రూ.80 వేలు మాయం....!

### -షట్టర్ తొలగించి వైన్‌షాప్‌లో చోరీ..
### -సీసీ ఫుటేజీలో నలుగురు దుండగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్ పట్టణ నడిబొడ్డున ఉన్న లక్ష్మీ వైన్‌షాప్‌లో తెల్లవారుజామున చోరీ జరగడం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు షట్టర్‌ను తొలగించి లోపలికి ప్రవేశించి క్యాష్ కౌంటర్‌లోని సుమారు రూ.80 వేల నగదును అపహరించి పరారయ్యారు. చోరీ ఘటన కేవలం ఐదు నిమిషాల్లోనే పూర్తయినట్లు సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా తెలుస్తోంది. రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు వైన్‌షాప్ వద్దకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. షట్టర్‌ను తొలగించిన అనంతరం లోపలికి ప్రవేశించి నగదును అపహరించి అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయిన దృశ్యాలు సీసీ ఫుటేజీలో నమోదయ్యాయి. చోరీకి ముందు, అనంతరం దుండగుల కదలికలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సమాచారం అందుకున్న హిందూపురం వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చోరీ జరిగిన ప్రాంతంలో ఆధారాలను సేకరించడంతోపాటు వైన్‌షాప్ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను సైతం పరిశీలిస్తున్నారు. దుండగులు ఏ మార్గంలో వచ్చారు.. చోరీ అనంతరం ఏ దిశగా వెళ్లారు అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. సీసీ ఫుటేజీలో లభించిన ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పట్టణ నడిబొడ్డున జరిగిన ఈ చోరీతో స్థానికంగా ఆందోళన నెలకొంది.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 01 అక్టోబరు 2026

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

### -ఈఎస్ఐ, పీఎఫ్ నిబంధనలపై స్పష్టత అవసరం

### -ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ సమావేశంలో డాక్టర్ పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ ఎదుర్కొంటున్న ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సంబంధిత రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరస్పరం చర్చించుకుని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. హిందూపురం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే.ఆర్. వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఎస్. రియాజ్‌తో పాటు హిందూపురం, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పాంచజన్య శ్రీనివాసులు



మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల నిర్వహణలో కరస్పాండెంట్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు పాఠశాలల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించి, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కరస్పాండెంట్స్ తమ పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలు, సిబ్బంది నిర్వహణ, ప్రభుత్వ నిబంధనలు, విద్యాసంస్థల అభివృద్ధికి సంబంధించిన అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. ఆయా సమస్యలపై పరస్పరం అభిప్రాయాలు, సూచనలు పంచుకున్నారు. వ్యక్తిగతంగా ఎదుర్కొనే సమస్యల కంటే సంఘటితంగా చర్చించి పరిష్కారానికి కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పలువురు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునేందుకు కరస్పాండెంట్స్ మధ్య సమన్వయం మరింత పెరగాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారం, విద్యాసంస్థల అభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా, సుమారు మూడు నెలల క్రితం డాక్టరేట్ పొందిన పాంచజన్య శ్రీనివాసులు ఈ సందర్భంగా కరస్పాండెంట్స్ ఘనంగా సన్మానించారు. ఆయనను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. సమావేశం కరస్పాండెంట్స్ మధ్య ఐక్యత, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సాగింది.

# శింగనమల నియోజకవర్గం ప్రజలకు సాగు త్రాగునీరు అందించండి.

### పెనకచర్ల డ్యాము ను పరిశీలించిన శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్.



ప్రజాభూమి, పుట్లూరు.

సింగనమల నియోజకవర్గ ప్రజలకు సాగు త్రాగునీరు అందించాలని వైఎస్ఆర్సిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలతో కలిసి బుధవారం పెనక చెర్ల డ్యామును సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ అయ్యా 10, 12 రోజుల లోపల నీరు వదలపకపోతే రైతులతో కలిసి మిమ్మల్ని మీ ఆఫీసుల్ని దిగ్బంధం చేస్తాం అని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు రైతుల పొలాల్లోకి వెళ్లి వాళ్ళ కన్నీటి కష్టాలను చూడండి అని ఇక్కడికి వచ్చి చూస్తే డ్యామ్ లో నీళ్లే లేవని పూలు వేసి టెంకాయలు కొడితే నీళ్లు రావని మా వాటా నాలుగు టీఎంసీల నీరు కచ్చితంగా నీరు మాకు రావాలని డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను విశాఖపట్నంనికి వస్తే 27 సెంటీమీటర్లు వర్షం కురిసిందని చెబుతున్నారు అయితే అయ్యా మీరు వస్తే ప్రకృతి వైపరీత్యాలే వస్తాయని అక్కడ తుఫాను పడి రైతులు నాశనమయ్యారని ఇక్కడ వర్షాలు లేక రైతులు నాశనమవుతున్నారని ఎద్దేవ చేశారు. రైతుల కడుపు కోతను తీర్చకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, మేము డ్యాము ను సందర్శించడానికి వస్తే కనీసం డ్యాము మీదికి కూడా అనుమతించలేదని డాం మీదికి అనుమతించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పోల్ రెడ్డి,గోపరాజు పల్లి దస్తగిరి, మదుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి,రైతులు బీసీ, నారాయణరెడ్డి, కే సురేష్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, భయపరెడ్డి లక్ష్మి రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో అంగన్వాడీల పాత్ర కీలకం

### - అంగన్వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయం



ప్రజాభూమి, చక్రాయపేట

సమాజాభివృద్ధిలో అంగన్వాడీల పాత్ర కీలకమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి స్థానిక శ్రీ వెంకటేశ్వర రాచరాయ కళ్యాణ మండపంలో నిర్వహించిన అంగన్వాడీ ఉత్సవాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలు అందుతున్నాయని తెలిపారు. తల్లులు, చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడంలో అంగన్వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి బాలల ఆరోగ్యం, పోషణ, విద్యకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ సునీత, సూపర్‌వైజర్ భారతి, సురభి ప్రభుత్వ వైద్యులు షేలే నాయక్, బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, నాయకులు రంగారెడ్డి, రాజారెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించండి

### ఆర్డీవోకు వైఎస్సార్‌సీపీ నేతల వినతి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్యం, మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ సుధీకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కొంగనపల్లి మురళి, కొంగనపల్లి రవి, మాజీ చైర్మన్ ప్రసాద్



లు బుధవారం పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి,మున్సిపల్ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత కొంతకాలంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, చెత్త సేకరణ వాహనాల నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతున్న పరిస్థితి ఉందని , దానివల్ల దుర్వాసనలు వెదజల్లుతున్న అన్నారు. పట్టణములోకుక్కలు, పందుల స్వైరవిహారం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుక్కల దాడులతో ప్రజలు గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుం టున్నాయనివారు పేర్కొన్నారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో బోర్లలో నీటిమట్టం తగ్గడం, మోటార్లు కాలిపోవడం తదితర కారణాలతో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని వారన్నారు . వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పలు కాలనీల్లో డ్రైనేజీ, యూజీడీ సమస్యలను పరిష్కరించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు.పులివెందుల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి వారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి అని వారిని కోరారు.

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వైపు రాయలసీమ అడుగులు

- రైతుల్లో ఉద్యాన సాగుపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- రాయలసీమ రైజింగ్ ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాయలసీమను ఉద్యాన పంటల ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, కోల్డ్‌చైన్, అంతర్జాతీయ ఎగుమతులకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్--రాయలసీమ రైజింగ్' కార్యక్రమంపై రైతులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హిందూపురంలో బుధవారం భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానం నుంచి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ర్యాలీని ప్రారంభించారు. ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ర్యాలీ సందడిగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, రాయలసీమలోని అనుకూల వాతావరణ పరిస్థితులు, భూమి, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుని ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యాన పంటల ద్వారా రైతులకు స్థిరమైన, లాభదాయకమైన ఆదాయం అందించడమే 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ప్రధాన లక్ష్యమన్నారు. విత్తనం నాటినప్పటి నుంచి పంట ఉత్పత్తి, అనంతర నిర్వహణ, మార్కెటింగ్, ప్రాసెసింగ్, విలువ జోడింపు వరకు ప్రతి దశలో



రైతులకు ప్రభుత్వ సహకారం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు సంప్రదాయ సాగు పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. బిందు, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవచ్చన్నారు. పాలీహౌస్, షేడ్‌నెట్ వంటి రక్షిత సాగు విధానాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. అధునాతన సాంకేతికతను ఉద్యాన సాగులో అనుసంధానం చేయడం ద్వారా తక్కువ వనరులతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. పంటలు పండించడం ఒక్కటే కాకుండా పంట అనంతర నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కోల్డ్‌చైన్ వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం, ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా రైతులకు మార్కెట్ అవకాశాలు పెరుగుతాయన్నారు. దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు రాయలసీమ ఉద్యాన ఉత్పత్తులను అనుసంధానం చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఉద్యాన రంగంలో వస్తున్న మార్పులను సద్వినియోగం చేసుకుని అధిక విలువ కలిగిన పంటల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాయలసీమను ఉద్యాన పంటల ఉత్పత్తి కేంద్రంగా మాత్రమే కాకుండా ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతుల వరకు సమగ్ర విలువ గొలుసుతో కూడిన హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, మండల ఉద్యాన అధికారి మహేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, ఆర్ఎస్‌కే సిబ్బంది, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -వ్యర్థాల పునర్వినియోగంపై విద్యార్థుల సృజనాత్మకతకు కలెక్టర్ ప్రశంసలు

### -పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత మెగా వైద్య శిబిరం.. -6 ఇ-ఆటోలు ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. బుధవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛత హి సేవ--2026 కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో రూపొందించిన 'వేస్ట్ టు వెల్త్' ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను ఆసక్తిగా తిలకించి, వాటి తయారీ విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను సృజనాత్మకంగా పునర్వినియోగించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విలువైన వస్తువులను తయారు చేయవచ్చని విద్యార్థులు చూపించిన తీరు అభినందనీయ






మన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన వేస్ట్ టు క్రాఫ్ట్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంఐఎంఎస్ ప్రైవేట్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, క్షేమ సమాచారంతో పాటు విధుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో దాదాపు 600 మంది పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. హిందూపురం పట్టణంలో ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరు ఇ-ఆటోలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పర్యావరణహిత బ్యాటరీ వాహనాల ద్వారా చెత్త సేకరణ వేగవంతం కావడంతో పాటు కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగంగా మార్చుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్, తహశీల్దార్ వెంకటేష్, మెప్మా పీడీ నాగరాజు, పురపాలక సంఘం అధికారులు, ఎంఐఎంఎస్ ఆసుపత్రి వైద్య బృందం, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో భోజనంపై ఫిర్యాదులు

### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి -కళాశాల ఆవరణలోనే వంటశాల ఏర్పాటు చేయాలి: పీడీఎస్‌యూ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. బుధవారం కళాశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పీడీఎస్‌యూ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతపై విద్యార్థినులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సి ఉందన్నారు. అయితే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెనూ ప్రకారం భోజనం అందడం లేదని ఆరోపించారు. కళాశాల ఆవరణలో వంట చేయకుండా బయట ప్రాంతంలో ఉదయం వండిన అన్నాన్ని తీసుకొచ్చి విద్యార్థినులకు అందిస్తున్నారని తెలిపారు. దీంతో భోజనం నాణ్యత తగ్గడంతోపాటు విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భోజనం నాణ్యత బాగాలేకపోవడంతో సగానికిపైగా విద్యార్థినులు ఇంటి నుంచి భోజన పెట్టెలు తీసుకొచ్చి తింటున్నారని తెలిపారు.




విద్యార్థినులకు అందాల్సిన ప్రభుత్వ పథకం సక్రమంగా అమలు కాకపోవడం పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. కళాశాల ఆవరణలోనే వంటగదిని ఏర్పాటు చేసి, అక్కడే తాజా భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా భోజనం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచే మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థినులకు అందించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే విద్యార్థినులను కలుపుకొని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, సందీప్, లక్ష్మీపతి, అభి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి




ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజ కవర్గానికి సంబంధించిన పలు అంశాలపై వైఎస్ జగన్‌తో ఆమె చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, పార్టీకి సంబం ధించిన అంశాలపై సమావేశంలో చర్చ జరిగినట్లు పేర్కొన్నారు.

# నాలుగు నెలలుగా తాగునీటి కోసం గౌడపాలెం ప్రజల అవస్థలు

## తాగునీటి సమస్య పరిష్కరించాలంటున్న గ్రామస్థులు




మచిలీపట్నం, ప్రజాభూమి రూరల్, పెద్ద కరగ్రహారం:
పెద్ద కరగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలోని గౌడపాలెం ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు నెలలుగా గ్రామంలో సక్రమంగా తాగునీటి సరఫరా లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తాగునీటి సమస్యను కూటమి నాయ కుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రధాన పైపులైన్లకు మోటారు పైపులు ఏర్పాటు చేసుకుని కొందరు నీటిని తోడుకుంటున్నా రని, దీంతో గ్రామంలోని ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా మరింత ప్రభావితమవుతోందని పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు సమస్యను తెలియజేసినా స్పందన లేకపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం మహిళలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కనీసం తాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందని వారు ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే ముందు ప్రస్తుత తాగునీటి సమస్యను పరిష్కరించి తమకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "గుక్కెడు తాగునీరు అందించాలని అడుగుతున్నాం. కనీస అవసరమైన నీటిని కూడా అందించలేని పరిస్థితి ఎందుకు వచ్చింది?" అంటూ గౌడపాలెం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పైపులైన్ల పరిస్థితిని పరిశీలించి అన్ని కుటుంబాలకు సమానంగా నీరు అందేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్థులు కోరుతున్నారు.

# సుద్దగుంపు అంగన్వాడీలో గర్భిణీస్త్రీలకు సామూహిక సీమంతాలు





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం
మండలంలోని సుద్దగుంపు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన "అంగన్వాడీ ఉత్సవ్ " కార్యక్రమంలో భాగంగా గర్భిణీస్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పోలవరం జిల్లా ICDS ప్రాజెక్ట్, కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వి మల్లిక ఆధ్వ ర్యంలో "9 వ జాతీయ పోషణ మాసం-2026, "అంగన్వాడీ ఉత్సవ్ " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సుద్దగుంపు అంగన్వాడీ కేంద్రంలో అంగ న్వాడీ ఉత్సవ్ కార్యక్రమంనీ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ వి మల్లిక పాల్గొని మాట్లాడుతూ 1.పిల్లలు -ఆరోగ్యం, 2.పోషణ, 3.సమగ్రాభివృద్ధి, 4. కేంద్రం ప్రభుత్వం పథకాలు పి ఎం ఎం వి వై, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, సాక్షం (అంగన్వాడీ ల అదునీకరణ ), పోషణ 2.0, కమ్యూనిటీ సామాజిక వేడుకలు మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమాని హాజరైన బీజేపీ జిల్లా కార్యదర్శులు బొర్రా. కామేశ్వరి, కె వెంకటరమణ, కె రాజు, బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పోషకారం తీసుకొని, ఆరోగ్యంగా ఉండాలి అని, ఆరోగ్యవంతమైన బిడ్డలను సమాజానికి అందించాలని తల్లులుకు సూచనలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ ఏ నయోమి రాణి, తల్లులు, కిశోరి బాలికలు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు మడకం పండయ్య, సోడి ముత్తయ్య, కబడి. శేఖర్, యూత్ కమిటీ సభ్యులు సెక్టార్లోని అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా కాపు జేఏసీ జిల్లా కమిటీకి టీ.ఆర్. ప్రసాద్ ఎంపిక



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం
కాపు, తూర్పుకాపు, మున్నూరు కాపు, తెలగ, బలిజ, ఒంటరి తదితర కాపు సామాజిక వర్గాల ఐక్యత, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కాపు జేఏసీలో పోలవరం జిల్లాకు నూతన బాధ్యతలు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు టీ.ఆర్. ప్రసాద్‌ను పోలవరం జిల్లా కాపు జేఏసీ జిల్లా కమిటీ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా టీ.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన కాపు జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజలను ఐక్యం చేస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. పోలవరం జిల్లా పరిధిలోని కాపు,తూర్పు కాపు.మున్నూరు కాపు.తెలగ, బలిజ, ఒంటరి తదితర వర్గాలను సమన్వయం చేసుకుని జేఏసీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. సామాజిక ఐక్యతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ రాష్ట్ర కాపు జేఏసీ నాయకత్వం సూచనల మేరకు ముందుకు సాగుతానని టీ.ఆర్. ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల కాపు జేఏసీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అభినందనలు తెలిపారు.

# అడ్డతీగల ఆశ్రమ పాఠశాల ఘటనపై ఎన్‌సీఎస్‌టీ నోటీసులు



### కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి నోటీసులు

### ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
అడ్డతీగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మైనర్ బాలికలకు సంబంధించిన ఘటనపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ స్పందించింది. ఈ వ్యవహారంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను సమర్పించిన ఫిర్యాదును ఆధారంగా చేసుకుని కమిషన్ విచారణ చేపట్టినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ ప్రకారం కమిషన్ విచా రణ ప్రక్రియ ప్రారంభించి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పోలవరం జిల్లా కలెక్టర్–జిల్లా మెజిస్ట్రేట్, పోలవరం డీఎస్పీలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, బాధ్యులపై చేపట్టిన చర్యలతో కూడిన నివేదికను నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సమర్పించాలని కమిషన్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.నిర్ణీత గడువులోగా నివేదిక సమర్పించకపోతే, సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలను వినియోగించి సంబంధిత అధికారులను కమిషన్ ముందు హాజరుపరిచేందుకు సమన్లు జారీ చేసే అవకాశం ఉందని నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ ఘటనకు సంబంధించి కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించే అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రంపచోడవరం గిరిజన సంక్షే మ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. రుక్మాంగదయ్య, అడ్డతీగల ఏటీడబ్ల్యూవో కృష్ణమోహన్ బాధ్యతలపై కూడా విచారణ జరపాలని కోరారు.ఎన్‌సీఎస్‌టీ నోటీసుల నేపథ్యంలో సంబంధిత అధికారులపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం, పోక్సో చట్టం కింద వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థుల భద్రత, సంక్షేమానికి సంబంధించి తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కోరింది.


NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES

NOTICE

# 5వ తారీకు ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేద్దాం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.
అక్టోబర్ 5వ తేదీన నిర్వహిస్తున్న ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేద్దామని, అఖిలభారతం ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహి ళలు మండల పరిధిలోనీ నూనెవారి గూడెం, గుల్లేటివాడ, తెల్లవారి గూడెం గ్రామాల్లో ప్రచార సమావేశం నిర్వహించి, మహిళలకు పిలుపునిచ్చారు. పోడు భూములు సమస్యల గురించి, 1/70చట్టం గురించి,3 జీవో చట్టం గురించి, పెరుగుతున్న ధరల గురించి, ఐదో తారీకు ఐటీడీఏ ముట్టడినీ జయప్రదం చేద్దామని ఐద్వా సంఘం మహిళలు గ్రామస్తులకు పిలుపుని చ్చారు. ఈ కార్య క్రమంలో బూబమ్మ నూనె, దుర్గ నునె, కనక, హరిత నూనె మాధురి, శిరీష, జిల్లా కమిటీ నూనె, అశ్వ ని, ఐద్వా మండల కార్యదర్శి సోడి రమాదేవి, మాజీ ఎంపీపీ కారం లక్ష్మి, మండల కమిటీ, సున్నం పార్వతి, సున్నం భద్రమ్మ, తెల్లం కన్నమ్మ, తేలం చిన్నక్క, సరొజీనీ, లలిత తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర వేళ అంబులెన్స్ సేవలు వినియోగించుకోండి




ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
516ఈ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు సత్వర వైద్యసేవలు అందిం చేందుకు అంబులెన్స్ సేవలు అందుబా టులో ఉన్నాయని హైవే టోల్ ప్లాజా అధికారులు తెలిపారు. ప్రమాదం లేదా ఇతర వైద్య అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే 8555091088 నంబర్‌కు ఫోన్ చేసి అంబులె న్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.హైవేపై 24×7 అంబులెన్స్ సేవలు అందుబా టులో ఉంటాయని, సమాచారం అందిన వెంటనే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకుంటారని అధికారులు పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజాభూమి

జనరల్

గురువారం, అక్టోబర్ 01, 2026







# బందరు పోర్టు పరిసరాల్లో అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట

**రెవెన్యూ, పోలీస్, మైనింగ్, ముడా శాఖలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు**

**అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తే వాహనాలు సీజ్.. బాధ్యులపై చట్టపరమైన చర్యలు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

బందరు పోర్టు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, పోర్టు విస్తరణకు కేటాయించిన భూముల్లో అక్రమ మైనింగ్, అనధికారిక మట్టి తవ్వకాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు బందరు ఆర్డీఓ సాంబశివరావు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్, ముడా శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.బుధవారం బందరు పోర్టు పరిసరాల్లోని ముడా పరిధిలో ఉన్న ప్రభుత్వ, కేటాయించిన భూములను టాస్క్‌ఫోర్స్ సభ్యులు సంయుక్తంగా పరిశీలించారు. భూముల పరిస్థితి, అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయా అనే అంశా లను పరిశీలించి, అక్రమ మైనింగ్‌ను అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు.

**పోర్టు విస్తరణకు 1,400 ఎకరాల భూమి..**బందరు పోర్టు రెండో దశ విస్తరణలో భాగంగా ప్రభుత్వం సుమారు 1,400 ఎకరాల భూమిని కేటాయించినట్లు ఆర్డీఓ తెలిపారు. పోర్టు అభివృద్ధికి కేటాయించిన భూముల్లో అనధికారికంగా మట్టి, ఇతర ఖనిజాల తవ్వకాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భూములు, పోర్టు అవసరాలకు కేటాయించిన భూముల్లో అనుమతులు లేకుండా తవ్వకాలు, మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**సీసీ కెమెరాలతో నిఘా..**అక్రమ మైనింగ్‌ను సమర్థవంతంగా అరికట్టేందుకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు. అనుమానాస్పద కదలికలు, మట్టి తరలించే వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.

**సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి..**ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా మైనింగ్, మట్టి తవ్వకాలు లేదా అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆర్డీఓ కోరారు. సమాచారం కోసం మచిలీపట్నం ఆర్డీఓ ఫోన్: 9849903962కు తెలియజేయవచ్చన్నారు. ప్రజలకు అధికారుల సంప్రదింపు వివరాలు అందుబాటులో ఉండేలా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక సమాచార బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అనుమతులు లేని మైనింగ్‌పై కఠిన చర్యలుప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడం, మట్టి లేదా ఖనిజాలను అక్రమంగా తరలించడం వంటి చర్యలకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ సాంబశివరావు హెచ్చరించారు. అక్రమ మైనింగ్‌కు ఉపయోగించే వాహనాలను సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారితో పాటు వారికి సహకరిస్తున్న వ్యక్తులను కూడా గుర్తించి, నిబంధనల మేరకు చర్యలు తీసుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈ సంయుక్త తనిఖీల్లో డీఎస్పీ, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్, సీఐ, ఎస్ఐ, తహసీల్దార్, ముడా అధికారులు, రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఇంచార్జ్ ఎస్ఐ డి రవి

ప్రజాభూమి ప్రతినిధి కూనవరం

మండలంలోని ప్రతిరోజు ప్రతి గ్రామంలో ప్రజలకు పోలీసువారి ఆధ్వర్యంలో సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు చిన్నార్కూర్ పంచాయతీ పరిధిలో చినార్కూర్ గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై ఇంచార్జ్ ఎస్ఐ డి రవి (ఏ ఎస్ఐ) అవగాహన కల్పించడం జరిగింది వివరాల్లోకి వెళితే దేశంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని కావున సైబర్ నేరాలపై మీరు జాగ్రత్తగా ఉండాలని మీకు ఎవరైనా ఫోన్ ద్వారా మీ పిల్లలకి యాక్సిడెంట్ అయింది లేదా మీ కుటుంబ సభ్యులు ప్రమాదంలో ఉన్నారు అంటూ మీ వివరాలు సేకరించి మీ నెంబర్ కు ఓటిపి వచ్చింది చెప్పండి అని మిమ్మల్ని అడుగుతూ ఉంటారు అలాంటివారికి ఓటీపీ వివరాలు చెప్పకండి అలాగే మీకు కొన్ని బహుమతులు పంపిస్తున్నాము అంటూ మీకు లింకు ద్వారా మీ ఫోన్ కి పంపిస్తారు అవి ఓపెన్ చేయకండి అలాగే ఇంటింటికి తిరుగుతూ మీ వద్ద ఆధార్ కార్డు సేకరణ చేస్తూ మీ ఫోన్ నెంబర్ ద్వారా లింకును సేకరిస్తూ ఉంటారు అవి కూడా ఎవరికీ కూడా ఆధార్ కార్డులు ఇవ్వకండి అలాగే బ్యాంకు నెంబర్లు చెప్పకండి అలాగే మీ పిల్లలకి ఫోన్లు ఇచ్చే ముందు జాగ్రత్తగా ఉండండి పిల్లలు ఆటలో పడి సైబర్ నేరగాళ్లు వలలు పడతారు కావున పిల్లలకి ఫోన్లు దూరంగా ఉంచండి అలాగే పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు పెద్దలు తెలియజేయాలి ఎవరైనా సరే ఆడపిల్లలను ఎక్కడ ముట్టుకోవాలి ఎక్కడ ముట్టుకుంటే అది తప్పు అని పిల్లలకు తల్లిదండ్రులు అవగా హన కల్పించాలి ఆ అవగాహనలో పిల్లలు నేటి నుండే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకుంటారు అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# కూటమి ఐక్యతతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

కూటమి ఐక్యతతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు.

అవనిగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న సందర్భంగా అవనిగడ్డ ప్రధాన సెంటర్లో బుధవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యా సం చిట్టిబాబు అధ్యక్షతన నాయకులు విక్కుర్తి రాంబాబు పర్యవేక్షణలో తొలుత ఒకటవ వార్డులో ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యం నుంచి కాలినడకన ర్యాలీగా విక్కుర్తి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. వారి వెంట కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతపట్టి, కూటమి ఐక్యత వర్ధిల్లాలి అంటూ.... పెద ఎత్తున నినాదాలు చేశారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు ప్రతిమకు విక్కుర్తి, కనపర్తి, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావులు పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల సారధ్యంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు దూసుకు వెళుతుంది అన్నారు.







అవనిగడ్డ నియోజకవర్గంలో శాశ్వత సమస్యలపై తాను ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను అహర్నిశలు శ్రమిస్తానని చెప్పారు.అనంతరం కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో కూటమి పార్టీలకు చెందిన మూడు పార్టీల కుటుంబ సభ్యులు పాల్గొనాలని సూచించారు.

అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో జరుగు తున్న అభివృద్ధి పనులలో స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు నియోజకవర్గ ఇన్చార్జ్ విక్కుర్తి శ్రీనివాస్ ను విధిగా ఆహ్వానించి, భాగస్వామ్యులను చేయాలని కనపర్తి పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయ కులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నేతల అండదండలతో అత్తింటి వారి వేధింపులపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**❖ మాజీ సీఎం జగన్ బంధువుల కంపెనీ నిర్వాకం.. రూ.29 లక్షల బాకీ ఎగ్గొట్టి ఐదేళ్లుగా వేధింపులు ❖ టీడీపీ ఏజెంట్‌గా ఉన్నందుకు కానిస్టేబుల్ కక్షసాధింపు.. పొలానికి వెళ్లే దారి మూసివేసి దౌర్జన్యం ❖ వైసీపీ వర్గీయుల దాష్టీకం.. భూమి ఆక్రమించి చంపుతామని బెదిరింపులు ❖ ఇంటిపై టీడీపీ జెండా కట్టినందుకు కాంగ్రెస్ నేత దాడి.. ఊరు విడిచి వెళ్లామనే కారణంతో వెబ్‌ల్యాండ్‌లో చేరని డీకేటీ భూమిఅర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ❖ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్. రాజశేఖర్**

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి:

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కనవరం గ్రామానికి చెందిన బొర్రా వీరలక్ష్మి నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తన అత్తగారైన బొర్రా మంగమ్మ, తోడికోడళ్లు బొర్రా వెంకటేశ్వరి, వెంకటలక్ష్మి, అలాగే బావగార్లు గోవిందు, రాంబాబులు కలిసి తనపై తీవ్రంగా చేయిచేసుకుని, దారుణంగా కొట్టి ఇంటి నుండి బయటకు గెంటివేశారు. తనపై వారు చేసిన దాడికి సంబంధించిన దృశ్యాలు, సాక్ష్యాధారాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేయగా, ఆ ఫోన్‌ను వారు బలవంతంగా లాక్కున్నారు. ఈ విషయమై రాజానగరం పోలీస్ స్టేషన్, డీఎస్పీ ఆఫీస్, జిల్లా ఎస్పీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన న్యాయం జరగలేదు.

స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల అండదండలతో ప్రత్యర్థులు పోలీసుల నుంచి తనకు ఎలాంటి సహాయం అందకుండా అడ్డుకుంటున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని నేతలు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్. రాజశేఖర్ లకు అర్జీ ఇచ్చి అభ్యర్ధించారు.కర్నూలుకు చెందిన పాలేటిగాండ్ల శంకర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఆదోనికి చెందిన సి.ఇ.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ వారికి వేరే వ్యక్తుల వద్ద అప్పు తెచ్చి మరీ ఎల్.డి.ఓ. ఆయిల్ సరఫరా చేశాను. మొత్తం చెల్లించాల్సిన రూ. 39,93,080/- లో కేవలం రూ. 10,00,000/- మాత్రమే చెల్లించారు. మిగిలిన బాకీ మొత్తానికి సంబంధించి ఇచ్చిన బ్యాంకు చెక్కులను మార్చుకునే గడువు ముగిసే వరకు "ఈ రోజు, రేపు, వచ్చే నెల" అంటూ కాలయా పన చేశారు. దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా మిగిలిన బకాయిలను చెల్లించలేదు. బయట అప్పులు తెచ్చి వ్యాపారం చేయడం వల్ల, అప్పులవాళ్లు ఇంటికి వచ్చి తీవ్ర ఒత్తిడి చేస్తూ అవమానిస్తున్నారు.

మాజీ సీఎం జగన్ కు బంధువులైన సంస్థ ప్రతినిధులు ప్రభాకర్, విశ్వనాథరెడ్డి, ఈశ్వరరెడ్డి బాకీ చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాను. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం సీతారామపురం గ్రామానికి చెందిన డి. భాస్కరనాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గతంలో టీడీపీ పోలింగ్ బూత్ ఏజెంట్‌గా పనిచేసిన కారణంతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన పోలీసు కానిస్టేబుల్ మునికుమార్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. తమకు చెందిన వ్యవసాయ పొలాన్ని తమకే విక్రయించాలని సదరు కానిస్టేబుల్ తీవ్ర ఒత్తిడి తెచ్చాడు.

అందుకు అంగీకరించకపోవడంతో నకిలీ అగ్రిమెంట్లు సృష్టించి కోర్టులో అక్రమ కేసులు బనాయించి మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నాడు. కానిస్టేబుల్ మునికు మా ర్‌పై గతంలోనే ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్లు నమోదై ఉన్నాయి. పోలీస్ శాఖలో ఉంటూనే గ్రామంలోని పొలాలకు వెళ్లే దారులను ముళ్లకం పలు వేసి మూసివేయిస్తున్నాడు. దీనివల్ల నిత్యం పొలం పనులకు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడుతున్నాం. కావున వారిపై చర్యలు తీసుకని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ప ల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కేతావత్ నాగేశ్వరరావు నాయక్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2018–19 నుంచి స్థానిక వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు వ్యక్తులు తనపై తీవ్రంగా దాడులు చేస్తూ, చంపుతామని బెదిరించి బలవంతంగా ఊరి నుంచి వెళ్లగొ ట్టారు. వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, సొంత ఇంటికి తాళాలు వేసి ఊర్లోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో విజయవాడలోని నిరాశ్రయు ల ఆశ్రమంలో తలదాచుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాను. ఈ అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, పైగా ఎస్సై ముందే ప్రత్యర్థులు తనపై చేతులతో, చెప్పులతో విచక్షణారహితంగా దాడి చేశారు. కేతావత్ బాలు నాయక్, జర్పల మోతీలాల్, కేతావత్ శంకర్ నాయక్, కేతావత్ అంజి, జర్పల మనీష, కేతావత్ బాయి, కేతావత్ పార్వతీబాయి తదితరులు తనపై నిరంతరం వేధింపులకు పాల్పడుతూ ప్రాణభయం కల్పిస్తు న్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సంజీగాళ్ల రాముడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 394/2, 395/2 లలో మొత్తం 1.89 ఎకరాల భూమిని 26-06-1975న ప్రభుత్వం తమకు డీకేటీ పట్టాగా మంజూరు చేసింది. సుమారు 35 సంవత్సరాల పాటు ఆ పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాను. 2013లో రాజకీయ కక్షల కారణంగా కాంగ్రెస్ పార్టీ వారు తెలుగుదేశం జెండ తమ ఇంటిపై కట్టుకున్నానని కాంగ్రెస్ పార్టీకి చెందిన రామిరెడ్డి తమ ఇంటిపై దాడి చేయించారు. ఇల్లు దగ్ధం కావడంతో ప్రాణభయంతో భార్యాపిల్లలను తీసుకొని పక్కనే ఉన్న చాగలమర్రికి వలస వెళ్లాల్సి వచ్చింది.

నాటి నుంచి ఇప్పటివరకు తన భూమిని ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో నమోదు చేయాలని కోరుతూ తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాల యం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన తోట రాణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త చిట్టిమోతి శాంతి సాగర్, కేవీయూ ఉద్యోగి తమ ముగ్గురు చిన్న పిల్లలు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వృద్ధురాలైన తల్లితో కలిసి తమ గ్రామంలో డోర్ నెం. 7-130/1 లో మూడేళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంట్లో నివాసముంటున్నాం. గత నాలుగు నెలలుగా పక్క ఇంటి యజమానులైన గద్దె పర్వీన్ భాను, సాయిప్రభ (తల్లీకూతుళ్లు) కాంపౌండ్ వాల్ తమదేనంటూ రాళ్ళు, మట్టి పోస్తూ ప్రతిరోజూ గొడవలకు దిగుతున్నారు. రెండు నెలల క్రితం కొందరితో కలిసి దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడి గోడకు రంగులు వేసి, రేకులు వేయడానికి ప్రయత్నిం చగా పోలీసులకు ఫిర్యాదు చేశాం. స్థానిక వి.ఆర్.ఓ. ఆర్. సుబ్రహ్మణ్యం, అతని భార్య కనకదుర్గ పక్కవారితో కుమ్మక్కై 15 అడుగుల రోడ్డును ఆక్రమించడమే కాకుండా, తమ ఇంటి కాంపౌండ్ గోడపై రేకులు వేసేందుకు సహక రిస్తూ, తమ కారు అద్దాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తమకి ఇల్లు విక్రయిం చిన బిల్డర్ యలమంచిలి వెంకట్రావు (చిన్నబాబు) కూడా వారికే వత్తాసు పలుకుతున్నారు. 26-09-2026న భర్త విధులకు వెళ్లిన సమయంలో కంకిపాడు మండల తహశీల్దార్ , వీఆర్వో, సిబ్బందితో కలిసి ఇంటికి వచ్చి, "మీకు అధికారికంగా నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. నేనే జడ్జిని.. ఈ ఏరియాలో నన్ను మించిన వాళ్లు లేరు.. వాళ్లు రేకులు వేసుకుంటా రు.. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.విశాఖ పట్నంకు చెందిన రూపాకుల రవికుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాతగారు స్వర్గీయ రూపా కుల రామకృష్ణయ్య 1920 నుంచి జాతీయోద్యమంలో పాల్గొని, మహాత్మా గాంధీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ హరిజన సేవా సంఘ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తల్లిదండ్రులు రూపా కుల సుబ్రహ్మణ్యం, విశాలాక్షిలు కూడా క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం, హరిజనుల ఆలయ ప్రవేశ ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన తామ్రపత్ర గ్రహీతలు. వారి దేశ సేవను గుర్తించి 1989 ఆగస్టు 15న ప్రభుత్వం పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ బర్లపేట పరిధిలోని సర్వే నెం. 42/1, 42/2 లలో 12.10 ఎకరాల మెట్ట భూమిని కేటాయించింది. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అప్పగించిన నాటి నుంచి ఎంతో శ్రమకోర్చి మామిడి, జీడి, టేకు, నీలగిరి తోటలు పెంచి సాగు చేసుకుంటున్నాం. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఎన్‌వోసీలు కూడా ఉన్నాయి.

గత కొంతకాలంగా పాండ్రంగి గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు, పిన్నింటి బంగారు నాయుడు, ఎగువ పాలవలస గ్రామానికి చెందిన మద్ది శేఖర్ మరికొందరు స్థానిక రౌడీషీటర్లతో కలిసి నకిలీ వన్-బి (1-B),అడంగల్, నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించారు. భూమి చుట్టూ ఏర్పాటు చేసుకున్న సిమెంట్ పోల్స్, కంచెను విరగ్గొట్టి లోపలికి చొరబడి దాదాపు 5 వేల నీలగిరి మొక్కలను ధ్వంసం చేశారు. అడ్డువచ్చిన వాచ్‌మెన్ కుటుంబంతో పాటు తమను చంపేస్తామని బెదిరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకని తమ సమస్య పరిష్కరించాలని కోరాడు.వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన మెరుగు



అరుణ కుమారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ భర్త పేరున సర్వే నెం. 339-38-P,4 లో దాదాపు 9 సెంట్ల విస్తీర్ణంలో పట్టా కలిగిన భూమి ఉంది. అయితే, పొరుగున ఉన్న బాలమ్మ అనే ఆమె తమ పొలంలో పనులు చేసుకోకుండా నిరంతరం అడ్డుపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కె.కొత్తపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ లేయమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కుటుంబ, ఆస్తి వివాదాలపై గతంలోనే ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించాను. అయితే ఆ అర్జీలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎదుటి పక్షం మరింత రెచ్చిపోయింది. మాపైనే ఫిర్యాదు చేస్తావా.. కేసు వెంటనే వెనక్కి తీసుకోమంటూ తమ మరిది కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, భార్య సుజాత, కుమారుడు అఖిలేష్‌లతో పాటు కొక్కిలిగడ్డ నాంచారయ్య, లీలమ్మ, నల్లోడు, వారి అనుచరులు పథకం ప్రకారం దాడికి తెగబడ్డారు. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న తమను చిన్న వంతెన వద్ద అడ్డగించి, నడిరోడ్డుపై పడవేసి, బట్టలు లాగేసి, బండరాళ్లతో విచక్షణారహితంగా కొట్టారు. స్థానికులు అడ్డుకోవాలని చూసినా వినకుండా తీవ్రంగా కొట్టడంతో భయంతో పక్కనే ఉన్న బంధువుల ఇళ్లలోకి పారిపోయి తలుపులు వేసుకున్నప్పటికీ, తలుపులు పగలగొట్టి మరీ చితకబాదారు. మా వాళ్లు హైదరాబాద్‌లో ఉన్నారు.. పోలీసులే మమ్మల్ని ఏమీ చేయలేరు.. నువ్వేం చేస్తావ్" అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో దూషించి, చంపుతామని బెదిరించారు.

కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన తలారి మల్లమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 479-4 లో సుమారు 1.13 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గతంలో తమ తండ్రి గున్నాగాళ్ల మల్లయ్య గారికి ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ పట్టాగా మంజూరు చేసింది. తండ్రి మరణానంతరం ఆ భూమిలో తామే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. అయితే, సీలింగ్ భూమి అనే విషయం తెలిసి కూడా కొందరు వ్యక్తులు మోసపూరితంగా ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రశ్నించినందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి జీవనాధారమైన భూమిని ఇప్పించాలని కోరారు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి సవిత

### పులివెందులలో 300 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ.. జెండా ఊపి ప్రారంభించిన మంత్రి, కలెక్టర్

### రాయలసీమ రైజింగ్ లో కడప రైతులు భాగస్వాములు కావాలి: మంత్రి సవిత పిలుపు

ప్రజాభూమి, పులివెందుల: రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రాయలసీమ రైజింగ్ – గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్ర మంలో వైఎస్ఆర్ కడప జిల్లా రైతులు పెద్దఎత్తున భాగస్వాము లు కావాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో బుధవారం పులివెందులలో నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీని మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాయలసీమలో ఉద్యాన పంటలకు ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రభుత్వం





చర్యలు చేపడుతోందన్నారు. ఆధునిక సాగు, మెరుగైన మార్కెటింగ్, శీతల గిడ్డంగులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎగుమతి అవకాశాలతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి మాట్లాడుతూ సుమారు రూ.లక్ష కోట్లతో రాయలసీమలో వ్యవసాయ, ఉద్యాన రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు. పులివెందులలో 300 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించామని, జలజీవన్ మిషన్, అమృత్ పథకాల ద్వారా 299 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని, లింగాలతో పాటు ఇతర ప్రాంతాల్లో అరటి సాగుకు నీటి ఇబ్బందులు లేకుండా చెరువులు నింపుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలోని 30 ఉద్యాన క్లస్టర్ల నుండి 3,000 మంది రైతులు మదనపల్లె కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేశామని, ప్రతి క్లస్టర్ కు 2 బస్సులు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహార సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, ఉద్యాన, వ్యవసాయ, ఏపీఎంఐపీ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ఆర్థిక ప్రగతికి పునాది

### -మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి --ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి

### -వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్ -జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు మరింత బలోపేతమవుతాయని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే నిజమైన మహిళా సాధికారతకు బాటవేస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. మహిళలు పొదుపు సంఘాల సభ్యులుగా మాత్రమే పరిమితం కాకుండా తమలోని నైపుణ్యాలను గుర్తించి వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంభన సాధించాలని పిలుపునిచ్చారు. హిందూపురం పట్టణంలోని సాయి తేజ ఫంక్షన్ హాల్‌లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్‌కు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన, వ్యాపార నిర్వహణ, స్వయం ఉపాధి, రుణ సదుపాయాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, ఉత్పత్తుల మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో కుటుంబ ఆదాయం పెరగడమే కాకుండా పిల్లల




విద్య, కుటుంబ ఆరోగ్యం, జీవన ప్రమాణాల మెరుగుదలపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక మహిళకు ఉపాధి లభిస్తే ఒక కుటుంబానికి ఆదాయ వనరు ఏర్పడుతుందని, అదే మహిళ ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగితే సమాజంలోనూ ఆర్థిక చైతన్యం పెరుగుతుందని వివరించారు. అందువల్ల మహిళా సంఘాల సభ్యులు తమకు ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా వ్యాపారాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాలు, దుస్తులు, హస్తకళలు, చిరు పరిశ్రమల ఉత్పత్తులు తదితర వాటికి మార్కెట్ అవకాశాలను అన్వేషించాలని, సంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా ఆధునిక మార్కెటింగ్ విధానాలను కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉత్పత్తి నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌పై దృష్టి సారిస్తే చిన్నస్థాయి యూనిట్లను కూడా పెద్ద వ్యాపారాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలు తమ యూనిట్లను మరింత విస్తరించుకోవాలని, అవసరమైన రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని అధికారులు సూచించారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలను గుర్తించి వారి ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా వ్యాపార అవకాశాలను పరిచయం చేసి, యూనిట్ల స్థాపన నుంచి మార్కెటింగ్ వరకు నిరంతర మార్గదర్శకత్వం అందించాలని మెప్మా సిబ్బందికి సూచించారు. వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు స్వయం ఉపాధి లేదా వ్యాపార కార్యకలాపాల్లో స్థిరపడేలా ప్రోత్సహించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా కుటుంబాలను స్వయం సమృద్ధి దిశగా నడిపించవచ్చని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా ఉత్పత్తి, వ్యాపారం, మార్కెటింగ్ రంగాల్లో అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం మహిళా సాధికారత, స్వయం ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి మెప్మా ద్వారా చేస్తున్న కృషికి గుర్తింపుగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. నాగరాజును జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ వీరయ్య, శ్రీ సత్యసాయి జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. నాగరాజు, హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున్, టీ.ఈ.ఎల్.హెచ్ వాసుదేవరెడ్డి, మున్సిపాలిటీ మెప్మా డీఎంసీ గంగులయ్య, సీఓలు నాగేంద్ర, సదానంద, వరలక్ష్మి, నాగరత్నమ్మ, నరసింహులు, మెప్మా జిల్లా, పట్టణ స్థాయి సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం- కడప జిల్లా మేజిస్ట్రేట్ డా. చెరుకూరి శ్రీధర్

ప్రజా భూమి, కడప సిటీ :

కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మార్గదర్శకత్వంలో కడపలో నిర్వహిం చిన జిల్లా స్థాయి ఉచిత మే గా వైద్య శిబిరం విజయవం తంగా జరిగింది. జిల్లా యం త్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల సమ న్వయంతో అన్ని వర్గాల ప్ర జలకు విస్తృత స్థాయిలో వై ద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ప థకాలు, ఆరోగ్య సేవలపై అ వగాహన కల్పించారు. ఈ మెగా వైద్య శిబిరంలో అన్ని వయస్సుల వారికి, వివిధ వ ర్గాల లబ్ధిదారులకు అవసర మైన వైద్య సేవలు అందుబ టులో ఉంచారు. చిన్నారు లు, గర్భిణీలు, మహిళలు, వృద్ధులు, యువత, విభిన్న దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు, ఈ శిబిరా న్ని సద్వినియోగం చేసుకు న్నారు. ఈశిబిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారు లు, సిబ్బంది పాల్గొని తమ శాఖలకు సంబంధించిన సే వలను ప్రజలకు అందించా రు. పట్టణ పేదరిక నిర్మూల న




సంస్థ, విభిన్న ప్రతిభావం తులు, వృద్ధుల సంక్షేమ శా ఖ, బ్యాంకింగ్ సేవలు, సంక్షే మ పథకాలకు సంబంధించి న ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శికత్వం సేవలను అందించారు. రహదారులు భవనాల శాఖ, కడప నగర పాలక సంస్థ, అ గ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ తదితర శాఖలు సమన్వ యంతో పనిచేసి శిబిరానికి అవసర మైన మౌలిక వసతు లు, పారిశుద్ధ్యం, భద్రత, రవా ణా ఇతర ఏర్పాట్లలో సహ కారం అందించాయి. మెగా వైద్య శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణ ల ద్వారా వైద్య పరీక్షలు, వై ద్య సలహాలు, ప్రయోగశా ల పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, చి కిత్సకు సంబంధిం చిన సూ చనలు అవసరమైన వైద్య సేవలకు మార్గదర్శకత్వం అందించారు. ఒకే వేదికపై వివిధ ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజల నుంచి శిబిరానికి విశే ష స్పందన లభించింది. ఈ శిబిర నిర్వహణలో జిల్లా వై ద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.యుగంధర్, ప్రభుత్వ జన రల్ ఆసుపత్రి సూపరిడెంట్ డా. పెంచల య్య, ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య సేవల స మన్వయ అధికారి డా.రఫిక్ పాషా, జిల్లా క్షయ నివారణ అధికారి డా.రవి బాబు, జిల్లా టీకాల అధికారి డా.ప్రవీ ణ్ కుమార్, జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ అధికారి డా. మహమ్మద్ తాహా, ప్రోగ్రామ్ అధికారి -- ఆర్‌బీఎస్‌కే డా. అరిఫుల్లా, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చెన్నారెడ్డి, ఆర్ఎంఓలు డా. శ్రీనివాస్, డా. రాజేశ్వరి, డా. రాజేష్ తదితర అధికారులు, సిబ్బందిసమన్వయంతో ఉచిత మెగా వైద్య శిబి రం మెగా సక్సెస్ అయిందని సంబంధిత అధికా రులు తె లియపరిచారు.

# రేషన్ కార్డులకు ఈ-కేవైసీ వెంటనే పూర్తి చేయాలి

### -5వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలి -నిర్లక్ష్యం వహిస్తే డీలర్లపై చర్యలు తప్పవు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత పెంచడంతోపాటు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అవకతవకలను నివారించేందుకు రేషన్ కార్డుదారులు ఈ--కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేష్, ఇన్‌చార్జి సీఎస్‌డీటీ లక్ష్మీనరసింహం సూచించారు. బుధవారం తహసీల్దార్ పర్యవేక్షణలో ఇన్‌చార్జి సీఎస్‌డీటీ లక్ష్మీనరసింహం మండల వ్యాప్తంగా ఉన్న స్టోర్ డీలర్లతో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి రేషన్ కార్డుదారుడి ఆధార్ వివరాలను రేషన్ కార్డుతో అనుసంధానం చేయడంతో పాటు సెల్‌ఫోన్ నంబర్‌ను కూడా లింక్ చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా 96 రేషన్ షాపుల పరిధిలో ఇప్పటివరకు 4,675 మంది లబ్ధిదారులు ఈ--కేవైసీ పూర్తి చేసుకోలేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులందరూ అక్టోబర్ 5వ తేదీలోపు తప్పనిసరిగా ఈ--కేవైసీ పూర్తి చేసుకునేలా స్టోర్ డీలర్లు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రక్రియతో అర్హులైన ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు సక్రమంగా అందడంతోపాటు పంపిణీలో



అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వివరించారు. లబ్ధిదారులకు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ ప్రతినిధులు నేరుగా ఫోన్ చేసే అవకాశం ఉందని, అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వాటిపై స్పందించే విధంగా కార్డుదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. గోడౌన్ నుంచి సరఫరా చేసిన ప్రతి బియ్యం బస్తాను స్కాన్ చేసిన అనంతరం మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇళ్లకు బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధార్, రేషన్ కార్డుతో ఒకే సెల్‌ఫోన్ నంబర్ అనుసంధానమై ఉండేలా చూడాలని, ఇకపై ఓటీపీ వచ్చిన అనంతరమే సరుకులు పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిత్యావసర సరుకుల పంపిణీలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులకు పూర్తిస్థాయిలో అందించేందుకే ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిబంధనల అమలులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత స్టోర్ డీలర్లపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ సిబ్బందితోపాటు మండలంలోని స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి.. పరిశుభ్రతపై అవగాహన

### - విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సీఈఏ ఆధ్వర్యంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం సమీపంలో మొక్కలు నాటడం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేసి వ్యర్థాలను తొలగించడంతో పాటు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. క్యాంపస్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డా. జి. వెంకటేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్--1 వాలంటీర్లు, సీఈఏ సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏపీకి తరలించాలి

### - శ్రీశైలం సమీపంలో ఏర్పాటు చేయాలి

### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెంటనే తరలించి, శ్రీశైలం సమీపంలో ఏర్పాటు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సి ఉండగా, రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తయినా హైదరాబాద్‌లోనే కొనసాగడం విచారకరమన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. బోర్డు తన విధులను సమర్థంగా నిర్వహించాలంటే శ్రీశైలం రిజర్వాయర్‌కు వీలైనంత సమీపంలో కార్యాలయం ఉండాలని తులసి రెడ్డి అన్నారు. శ్రీశైలం, కర్నూలు లేదా నంద్యాలలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా జలాల నిర్వహణ, ప్రాజెక్టుల నియంత్రణ, నీటి సరఫరాపై బోర్డు సమర్థంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛ కడప లక్ష్యంగా అశోక్ నగర్ బస్టాప్ వద్ద పారిశుధ్య పనులు

ప్రజాభూమి,కడప సిటీ:




కడప పట్టణం చిన్న చౌక్ ఏరియాలో స్థానిక అశోక్ నగర్ మద్రాస్ హోటల్ సమి పంలో ఉన్న బస్టాప్ వద్ద పేరుకుపోయిన చెత్త చెదారా న్ని శానిటేషన్ సిబ్బంది త క్షణమే తొలగించి, ఆ ప్రాంతా తాన్ని శుభ్రపరిచారు. కడప శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డ ప్పగారి శ్రీనివాసులురెడ్డి ఆ దేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది బస్ స్టాప్ ప్రాంతంలో వ్యర్థాలను కుప్పలు, తి ప్పలుగా వేస్తూ అపరిశుభ్రం చేస్తున్నారన్న స్థానికుల ఫిర దుపై అధికారులు తక్షణమే స్పందించారు. ఈస్ట్ జోన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, 5/1 శానిటరీ సెక్రటరీ మల్లా రెడ్డి సచివాలయ సిబ్బంది తో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగిం చడమే కాకుండా, ఆ ప్రాంత మంతా శుభ్రం చేసి రంగవల్లి కలతో ముగ్గులు వేయించా రు. అనంతరం అక్కడ పూల మొక్కలను నాటి ఆ ప్రదేశా న్ని సుందరంగా తీర్చిదిద్దా రు. ఇకమీదట ఎక్కడపడితే అక్కడ చెత్తవేయకూడదని, 'స్వచ్ఛ కడప'లో భాగంగా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని అధికారులు స్థానికప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కడప నగర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్, కార్పొరేషన్ డి ఈ , ఏ ఈ జనార్దన్ రెడ్డి, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరికి వీడ్కోలు.. గజమాలతో ఘన సన్మానం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో జి. ఉమామహేశ్వరి పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని గజమాలతో ఆమెను ఘనంగా సత్కరించారు.



## 150 ఏళ్ల ప్రస్థానానికి ఘనంగా వేడుకలు.. ఒంగోలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**పల్లా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు**

ప్రజాభూమి ప్రతినిధి-ఒంగోలు

ఒంగోలు నగర 150 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు చరిత్ర, అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ పల్లా ప్రసంగించారు. 1876 సెప్టెంబరు 30న మున్సిపాలిటీగా ఏర్పడిన ఒంగోలు నేడు కార్పొరేషన్ స్థాయికి ఎదగడం చారిత్రక పరిణామమని పేర్కొన్నారు.ఎందరో పోరాట యోధులు, కవులు, ప్రముఖులకు ఒంగోలు నేల పుట్టినిల్లుగా నిలిచిందని పల్లా అన్నారు. ఒంగోలు గిత్తకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను భావి తరాలకు చాటిచెప్పేలా 150 ఏళ్ల వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక అభివృద్ధి వైపు ఒంగోలు శరవేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పల్లా పేర్కొన్నారు. ఒంగోలు వంటి చారిత్రక నగరాలకు మౌలిక వసతులు, వైద్య, విద్య, పారిశ్రామిక రంగాల్లో మరింత ఊతమిచ్చి అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.150 ఏళ్ల చరిత్రను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, రాబోయే తరాలకు మరింత అభివృద్ధి చెందిన ఒంగోలును అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పల్లా పిలుపునిచ్చారు. ఒంగోలు చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను ప్రపంచానికి చాటేలా ఈ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రతిభావంతులకు విమాన ప్రయాణం

**హైదరాబాద్ క్షేత్ర పర్యటనకు బయల్దేరిన విద్యార్థులు**





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదిమంది ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు బుధవారం మధురపూడి విమానాశ్రయం నుంచి విమానంలో హైదరాబాద్ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. 'రౌండ్ టేబుల్ ఇండియా' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన యాత్ర ద్వారా విద్యార్థులలో ఉన్నత ఆశయాలను, వైజ్ఞానిక స్పృహను పెంపొందించడమే లక్ష్యమని రక్ష ఫౌండేషన్ చైర్మన్ తొగరు మూర్తి తెలిపారు.బుధవారం ఉదయం 6 గంటలకు పాఠశాల ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే తల్లిదండ్రుల త్యాగాలను విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. మీరు చదివిన స్కూల్‌కే రేపు ముఖ్య అతిథిగా వచ్చే స్థాయికి ఎదగాలి. మీ ఆటోగ్రాఫ్ కోసం సమాజం ఎదురుచూసేలా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా తొలి రోజు హైదరాబాద్ చేరుకున్న అనంతరం గోల్కొండ ఫైవ్ స్టార్ హోటల్‌లో విడిది, అనంతరం వండర్ లా, రామోజీ ఫిలిం సిటీ, సాలార్ జంగ్ మ్యూజియం సందర్శన,రెండో రోజు నగరం పరిధిలోని పలు ప్రముఖ విజ్ఞాన కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించడంతో పాటు ప్రత్యేక మోటివేషన్ తరగతులు, మూడో రోజు ఉదయం ప్రతిష్టాత్మక 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలులో విద్యార్థులు రాజమండ్రికి తిరుగుపయనమవుతరన్నారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ ఇండియా ప్రెసిడెంట్ అడ్డూరి గౌతమ్ వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంతో దేశం గర్వించే స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి గైడెన్స్, సహాయ సహకారాలు కావాలన్నా తమ సంస్థ తరఫున అందిస్తామని అభయమిచ్చారు.తన పాఠశాల విద్యార్థులను ఈ అరుదైన విజ్ఞాన యాత్రకు ఎంపిక చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ జవహర్ ఉపాధ్యాయ బృందం నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రావూరుపాడులో కొలువుదీరనున్న విజయదుర్గాదేవి

- రూ.70 లక్షలతో అత్యద్భుతంగా నూతన ఆలయ నిర్మాణం..
- ప్రత్యేక ఆకర్షణగా సింహద్వారం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి





భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పూజలందుకుంటున్న శ్రీ విజయదుర్గాదేవి మరింత వైభవంగా కొలువు దీరేందుకు రావూరుపాడులో నూతన ఆలయం రూపుదిద్దుకుంటోంది. గ్రామస్తుల ఐక్యత, భక్తుల సహకారంతో సుమారు రూ.70 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన పుప్పాల వెంకటరావు, గాజుల, సిద్దా కుటుంబాలతో పాటు గ్రామస్తులు, పెద్దలు, యువకులు ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారు. ప్రస్తుతం ఆలయ శ్లాబ్ పనులు పూర్తయ్యాయి. త్వరలో గర్భ గుడి, గోపుర నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.పాత ఆలయంలో స్థలం సరిపోకపోవడంతో భక్తుల సౌకర్యార్థం నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నారు. సుమారు 400 ఏళ్ల క్రితం రెడ్డి రాజులు నిర్మించిన కట్టడాల శైలిని స్ఫూర్తిగా తీసుకుని, ఆధునిక సాంకేతికతను మేళవించి రూపొందిస్తున్న సింహద్వారం ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.ఆలయ నిర్మాణం పూర్తయితే రావూరుపాడు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులకు కూడా ఇది ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలనుకునే భక్తులు, దాతలు గ్రామ పెద్దలను సంప్రదించి తమ వంతు సహాయాన్ని అందించాలని కోరారు. అమ్మవారి ఆలయ నిర్మాణంలో భాగస్వాములై విజయదుర్గాదేవి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## భవిష్యత్ అవసరాలకై సమగ్ర నీటి ప్రణాళిక

- పక్కాగా ఇరిగేషన్ క్యాలెండర్ అమలు
- విశాఖ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు
- సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

వివిధ రంగాలకు నీటి భద్రతే లక్ష్యంగా సమగ్ర నీటి ప్రణాళిక రూపొందించాలని, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఎక్కడా రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం జలవనరుల శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి అవసరమైన సమగ్ర నీటి ప్రణాళికను రూపొందించాలంటూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... అన్ని రంగాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికను రూపొందించాలన్నారు. తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలుకుని... పంట కాల్వల వరకూ పూర్తి స్థాయి ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలు, మైక్రో ఇరిగేషన్, హైడల్ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. విశాఖ నగర వాసుల తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలను తీర్చేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా తాగునీటి సరఫరా కెనాల్ మీదుగా కణితి బాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు నీటిని నిరంతరాయంగా పంపే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అలాగే జలశయాల నుంచి విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.



**పోలవరానికి పర్యాటక హంగులు**

ఇరిగేషన్ క్యాలెండర్‌లో పొందుపరిచిన ప్రాధాన్యతా ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్యాలెండరులో నిర్దేశించుకున్న విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ పురోగతిపై సీఎం ఆరా తీస్తూ.. వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తి కావాలని, ఎక్కడా ఆర్థికపరమైన లేదా ఇతర ఇబ్బందులు రాకూడదని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటకంగానూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా వచ్చే నీటితో వీలైనంత మేరకు అనకాపల్లి జిల్లాలోని రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. జల సంరక్షణనూ ప్రజా ఉద్యమంగా మలచాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం... వాటి వల్ల కలిగే ప్రయోజనాలు... నీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలని సూచించారు. జలధార-జలహారతి వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భూగర్భ జలాల పెంపుతో కలిగే లాభాలను వివరించి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక శాఖ, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## భవిష్యత్ అవసరాలకై సమగ్ర నీటి ప్రణాళిక

- పక్కాగా ఇరిగేషన్ క్యాలెండర్ అమలు
- విశాఖ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు
- సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

వివిధ రంగాలకు నీటి భద్రతే లక్ష్యంగా సమగ్ర నీటి ప్రణాళిక రూపొందించాలని, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఎక్కడా రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం జలవనరుల శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి అవసరమైన సమగ్ర నీటి ప్రణాళికను రూపొందించాలంటూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... అన్ని రంగాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికను రూపొందించాలన్నారు. తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలుకుని... పంట కాల్వల వరకూ పూర్తి స్థాయి ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలు, మైక్రో ఇరిగేషన్, హైడల్ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. విశాఖ నగర వాసుల తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలను తీర్చేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా తాగునీటి సరఫరా కెనాల్ మీదుగా కణితి బాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు నీటిని నిరంతరాయంగా పంపే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అలాగే జలశయాల నుంచి విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**పోలవరానికి పర్యాటక హంగులు**

ఇరిగేషన్ క్యాలెండర్‌లో పొందుపరిచిన ప్రాధాన్యతా ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్యాలెండరులో నిర్దేశించుకున్న విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ పురోగతిపై సీఎం ఆరా తీస్తూ.. వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తి కావాలని, ఎక్కడా ఆర్థికపరమైన లేదా ఇతర ఇబ్బందులు రాకూడదని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటకంగానూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా వచ్చే నీటితో వీలైనంత మేరకు అనకాపల్లి జిల్లాలోని రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. జల సంరక్షణనూ ప్రజా ఉద్యమంగా మలచాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం... వాటి వల్ల కలిగే ప్రయోజనాలు... నీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలని సూచించారు. జలధార-జలహారతి వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భూగర్భ జలాల పెంపుతో కలిగే లాభాలను వివరించి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక శాఖ, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## రబీ పంటల ఎంఎస్‌పీ పెంపు రైతులకు మరింత ధర భరోసా

**- 2027-28 మార్కెటింగ్ సీజన్‌కు కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

2027-28 మార్కెటింగ్ సీజన్‌కు రబీ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో అన్ని నిర్దేశిత రబీ పంటల ఎంఎస్‌పీ పెంపునకు ఆమోదం తెలపడం రైతులకు మరింత ధర భరోసా కల్పించే నిర్ణయమని పేర్కొన్నారు. గోధుమకు క్వింటాల్‌కు రూ.2,610, బార్లీకి రూ.2,286, శనగకు రూ.5,958, మసూర్ పప్పుకు రూ.7,390, రేప్‌సీడ్ ఒ మస్టర్డ్/ఆవాలకు రూ.6,613, కుసుమకు రూ.7,215 కనీస మద్దతు ధరగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. గత సీజన్‌తో పోలిస్తే కుసుమకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్ మస్టర్డ్‌కు రూ.413, మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున ఎంఎస్‌పీ పెంచినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలకు అధిక మద్దతు ధర కల్పించడం ద్వారా రైతులను పంటల వైవిధ్యీకరణ వైపు ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

## బంగారం కాజేసిన నాలుగురు నిందితుల అరెస్టు .

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



రామచంద్రపురంలో సుమారు మూడు కోట్ల రూపాయలు విలువచేసే రెండు కేజీల 400 గ్రాములు బంగారాన్ని దోచేసిన నలుగురు నిందితులను రామచంద్రపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రామచంద్రపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 22వ తేదీ మహారాష్ట్రకు చెందిన జితేంద్ర సింగ్ రాజ్ పురోహిత్ అనే వ్యక్తి బంగారు వస్తువులు ఆర్డర్ తీసుకొని కాకినాడ నుండి రావులపాలెం వెళ్లే ఆర్టీసీబస్సు కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఎక్కి తనతో పాటు తెచ్చుకున్న శాంపిల్ బంగారం వస్తువులు సుమారు రెండు కేజీ 400 గ్రాములు తీసుకుని బస్సులో ప్రయాణిస్తూ రామచంద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద దిగాడు. దీంతో ఫిర్యాదు తన స్నేహితుడు దినేష్ జైన్ ని కలవటనికి వెళుతుండగా ఐదుగరు వ్యక్తులు తెలుపు రంగు స్కార్పియో కారులో వచ్చి ఫిర్యాదుని కత్తులతో బెదిరించి భయపెట్టి అతని వద్ద బంగారం తీసుకొని పారిపోయినట్లు తెలియజేశాడు.దీంతో రాజ్ పురోహిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాదు చెప్పిన ముద్దాయిల ఆచూకీ ఆదారంగా నిందితులు మహారాష్ట్రకు చెందిన వారుగా గుర్తించి విచారణ చేపట్టగా బుధవారం మధ్యాహ్నం ప్రాంతంలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతున్నారని వచ్చిన సమాచారం మేరకు ద్రాక్షారామంలో తోటపేట పరిధిలో నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని ద్రాక్షారామం తోటపేట వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారు ఉంగరం , కత్తి స్వాధీన చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టుకి పంపినట్లు రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిల కోసం తీవ్రమైన గాలింపులు చేపట్టినట్లు ఎస్సై ఈసందర్భంగా తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి, హత్య కోణంలో పోలీసుల దర్యాప్తు

**-రంగంలోకి డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్, ఆర్ఎస్ఎఫ్ఎల్ బృందాలు.**





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు మండలం మడికి గ్రామం నాగులపేట - మల్లవన్న తోట వెళ్లే మార్గంలో బ్రహ్మాజీ నర్సరీ సమీపంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. మడికి గ్రామానికి చెందిన మంగి రమేష్ (24), (తండ్రి శ్రీను) మృతదేహం నర్సరీ సమీపంలో ఉన్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఆలమూరు ఎస్సై నరేష్ విషయాన్ని ఉన్నతాధికారులైన డీఎస్పీ మురళీమోహన్, సీఐ విద్యాసాగర్‌కు తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. యువకుడి మృతి అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు హత్య జరిగిందా? లేక ఇతర కారణాలతో మృతి చెందాడా? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించేందుకు డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు, ఆర్ఎస్ఎఫ్ఎల్ బృందాలను రంగంలోకి దించారు. డీఎస్పీ మురళీమోహన్, సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్ పర్యవేక్షణలో దర్యాప్తు బృందాలు సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆధారాలను సేకరిస్తున్నాయి. మృతుడి మృతికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్సై నరేష్ తెలిపారు.

## జాతీయస్థాయి పోటీల్లో గొల్లపాలెం విద్యార్థిని దీపికకు గోల్డ్ మెడల్.




ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని లోకేశ్వరి దీపిక గోల్డ్ మెడల్ సాధించి.మహారాష్ట్ర లో ఛత్రపతి షాంబాజీ నగర్ లో సెప్టెంబర్ 27 నుండి 30 వరకు జరిగిన 39 జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు గ్రాండ్ ఫైనల్ లో కేరళ పై 4-3 తేడా తో గెలిచి బంగారు పతకం సాధించింది. ఆంధ్రప్రదేశ్ టీమ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం 9 తరగతి విద్యార్థి ని కాకరపల్లి లోకేశ్వరి దీపిక రాణించి విజయం లో భాగస్వామి కావడం మా పాఠశాల కి గర్వకారణం గా నిలిచింది అని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ ఎస్ బి సుశీలా మణి తెలిపారు.ఈ సందర్భంగా దీపిక ని, శిక్షణ ఇచ్చిన పీడీ జి సునీల్ కుమార్, వి ఇమ్మనేయల్ రాజు ని స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాంబాబు ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బండి శేషగిరి, పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు అభినందించారు.

## కుడో పోటిల్లో మోడరన్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



విశాఖపట్నం పరవాడలో జరిగిన ఆరవ కుడో రాష్ట్రస్థాయి టోర్నమెంటులో "అండర్ 17 పిఐ" కేటగిరి నందు రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం సిఈసీ చదువుతున్న బి.కీర్తి అమూల్య ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి విజేతగా నిలిచిన కీర్తి అమూల్యను బుధవారం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. గ్రామీణ ప్రాంతా నికి చెందిన తమ విద్యార్థిని కీర్తిఅమూల్య రాష్ట్రస్థాయిలో సత్తా చాటడం అభినందనీయమని రావు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఘనవిజయాలు సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కీర్తి అమూల్య మాట్లాడుతూ రామచంద్రపురం మండలం హసన్ బాద తన స్వగ్రామమని,తండ్రి ఆనందబాబు ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు న్నారని, తల్లి పద్మ గృహిణి అని తెలిపింది. భవిష్యత్తులో దేశం తరపున ప్రాతినిధ్యం వహించాల న్నదే తన లక్ష్యమని పేర్కొంది. చదువుతోపాటు క్రీడల్లో తనను ప్రోత్సహిస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపింది.